జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం








రంగారెడ్డి | గురువారం 7 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## 2.62 కోట్ల మంది మహిళలకు

# ఉచిత బస్సు ప్రయాణం



- బార్బర్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- అక్రెడిటేషన్ కమిటీలో యూనియన్లకు ప్రాధాన్యం
- పలు సంస్థలకు భూములు కేటాయింపు
- కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాను మీ వివరించిన మంత్రి పార్థసారథి

**అమరావతి**

రాష్ట్ర సచివాలయంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ లో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి క్యాబినెట్ ఆమోద ముద్ర వేసి ప్రభుత్వం తన విశ్వసనీయతను చాటుకుంది. ఈ నెల 15 వ తేదీ నుండి మహిళలకు “ఉచిత బస్ ప్రయాణం” పథకాన్ని అమలు చేయడం జరుగుచున్నది. ఇదే తరహాలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ తప్పక అమలు చేస్తుంది. రాష్ట్రంలో 5.25కోట్ల జనాభా ఉండగా అందులో 2.62 కోట్ల మంది మహిళలు ఉన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, - మిగతా3లో



### చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు

- ‘గల్వాన్’ ఘటన తర్వాత తొలిసారి!
- తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సులో ఆయన పాల్గొననున్నారు.
- ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం



### ఉత్తరాఖండ్ జలప్రళయం..

- 28 మంది కేరళ పర్యాటకుల బృందం గల్లంతు
- ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు
- మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది.



### జీవీఎంసీ స్టాడింగ్ కమిటీ

## ఎన్నికల్లో స్తతా చాటిన కూటమి

- మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి.
- స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి.
- మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది.

**విశాఖపట్నం**

విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి. బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు - మిగతా3లో



### రాజకీయ పోరాటాల కోసం

# కోర్టును వాడుకోవద్దు


- ప్రభుత్వ ప్రకటనల్లో ముఖ్యమంత్రి, మాజీ సీఎంలకు సంబంధించిన ఫొటోలు ఉండడం సర్వసాధారణమైన విషయం
- దానిని అనవసర రాద్ధాంతం చేసే ప్రయత్నాలు మానుకోవాలి
- గతంలో తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను, సదరు పిటిషన్‌నూ సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది

2



### అందువల్లే మోదీ ట్రంప్ వ్యాఖ్యలకు అడ్డు చెప్పట్లేదు

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- టారిఫ్‌లపై ట్రంప్ పదేపదే బెదిరింపులకు పాల్పడినా మోదీ మౌనంగా ఉండిపోయారు
- రష్యా చమురు ఒప్పందాల ఆర్థిక వ్యవహారాలు బయటపడతాయి



## ఏఐతో ఉద్యోగాలు పోవు

- ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనే అంతా ఆందోళన చెందుతున్నారు
- కానీ ఏఐ ప్రస్తుతం జరుగుతున్న పనిని మార్చేసి అందులో నూతనత్వం తీసుకు వస్తుంది
- భవిష్యత్తులో ఏఐ కారణంగా భవిష్యత్తులో మూడు ప్రధాన కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి




## అన్నదాతల్లో అయోమయం

- పీఎం కిసాన్. అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల్లో వ్యత్యాసం
- రెండు పథకాలు.. లక్ష్యం రైతుకు పెట్టుబడి సాయం
- కేంద్ర జాబితాలో ఉన్న లబ్ధిదారులు.. రాష్ట్ర జాబితాలో లేరు
- రూ.5 వేలు పడిన వారికి రూ.2 వేలు పడలేదు..
- రెండు పథకాల మధ్య 3 68.864 30 మంది రైతులు

**అమరావతి**

అన్నదాత సుఖీభవ.. ఇది రాష్ట్ర ప్రభుత్వ పథకం.. పీఎం కిసాన్.. ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. రెండు పథకాల లక్ష్యం ఒక్కటే అన్నదాతకు పెట్టుబడి సాయం అందించడం. ఇంత వరకు బాగానే ఉంది. లబ్ధిదారుల ఎంపికలో రెండు పథకాలకు పొంతన లేదు. ఒక పథకం జాబితాలో ఉన్న లబ్ధిదారులు.. మరో పథకం జాబితాలో లేరు. పీఎం కిసాన్ పథకం కింద రూ.2 వేలు నగదు జమ అయిన అన్ని ఖాతాలకు.. అన్నదాత సుఖీభవ సొమ్ము రూ.5 వేలు జమ కాలేదు. ఇదే పరిస్థితి అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారులది. పీఎం కిసాన్‌కు అర్హత ఉంటే.. సుఖీభవ పథకానికి ఎలా అనర్హులం అవుతామంటూ.. బాధితులు ప్రశ్నిస్తున్నారు. సుఖీభవ పొందిన తమకు.. పీఎం కిసాన్ ఎందుకివ్వరని సదరు రైతులు నిలదీస్తున్నారు. ఇలాంటి లబ్ధిదారులు వందల్లో ఉంటే ఎక్కడో పొరపాటు జరిగిందని భావించవచ్చు. ఈ సంఖ్య వేలల్లో ఉంది. - మిగతా3లో

### ఓటమి తప్పదనే పులివెందులలో

# టీడీపీ గూండాల అరాచకాలు



- అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలనే ప్రయత్నాన్ని కూటమి నేతలు చేస్తున్నారు
- ‘వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణం
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగితే తమకు ఓటమి తప్పదన్న సంగతి అర్థమై ఇలా కూటమి నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారు.

**వైఎస్సార్ జిల్లా**

తన సొంత నియోజకవర్గం పులివెందులలో గత రెండ్రోజులుగా జరిగిన పరిణామాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరా తీశారు. టీడీపీ శ్రేణుల మూక దాడిలో గాయపడిన నలుగురిని బుధవారం సాయంత్రం ఆయన ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ క్రమంలో చోటు చేసుకున్న అరాచ ఘటనలను తీవ్రంగా ఖండించారాయన. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలనే ప్రయత్నాన్ని కూటమి నేతలు చేస్తున్నారని, దీనిని బలంగా తిప్పికొడదామని వైఎస్ జగన్ ఈ సందర్భంగా బాధితులకు సూచించారు. “వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణం. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగితే తమకు ఓటమి తప్పదన్న సంగతి అర్థమై ఇలా కూటమి నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారు. ఈ అనైతిక కార్యక్రమాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీకి తగిన బుద్ధి చెబుతారు” అని జగన్ బాధితులతో అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అందరికీ అండగా - మిగతా3లో



### 20లక్షల మందికి ఉపాధి అవకాశాలు

- మార్పులను స్వీకరిస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలు: ఏపీ మంత్రి లోకేశ్
- కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లో మరింత నైపుణ్యం పెంచుకోవాలి
- కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ ఐటీఐలను దత్తత తీసుకొని, ఆధునిక సాంకేతికతపై శిక్షణ ఇస్తున్నాయి
- నా పాదయాత్రలో ఎక్కడ చూసినా మహిళా ఉద్యోగులు కనిపించారు.

# రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు







**న్యూఢిల్లీ:** ప్రభుత్వ ప్రకటనల్లో ముఖ్యమంత్రి, మాజీ సీఎంలకు సంబంధించిన ఫొటోలు ఉండడం సర్వసాధారణమైన విషయమని, దానిని అనవసర రాద్ధాంతం చేసే ప్రయత్నాలు మానుకోవాలని సుప్రీం కోర్టు బుధవారం వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో గతంలో తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను, సదరు పిటిషన్‌నూ సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది.
'స్టాలిన్ విత్ యూ(ఉంగలదాన్' కార్యక్రమం విషయంలో అన్నాడీఎంకేకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ ప్రకటనల్లో సీఎం ఫొటో, పేరు ఉండడంలో ఎలాంటి అభ్యంతరాలు లేవంటూ బుధవారం స్పష్టం చేసింది. గతంలో మద్రాస్ హైకోర్టు తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పును కొట్టేసింది. అలాగే పిటిషనర్ అయిన అన్నాడీఎంకే సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు వీసీ షణ్ముగంకు రూ.10 లక్షల జరిమానా విధిస్తూ మందలించింది.
మద్రాస్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచారణ జరిపిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. సంక్షేమ పథకాల ప్రచారంలో సీఎం ఫొటో వాడడం తప్పేం కాదని స్పష్టం చేసింది. చాలా రాష్ట్రాల్లో ఇది జరుగుతోందని గుర్తు చేసింది. అలాగే గతంలో అన్నాడీఎంకే ప్రభుత్వం కూడా ఇదే తరహాలో పథకాలను కొనసాగించిన తీరుపైనా ప్రశ్నలు గుప్పించింది. ఈ క్రమంలో పిటిషనర్ అన్నాడీఎంకే నేత అయిన షణ్ముగంను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. బతికి ఉన్న వ్యక్తులతో పాటు మాజీ సీఎంలు, పార్టీ నేతలు, పొలిటికల్ పార్టీల పేర్లను సంక్షేమ పథకాలకు పెట్టొద్దని, అందుకు సంబంధించిన ఫొటోలను కూడా వినియోగించవద్దని గతంలో షణ్ముగం పిటిషన్ ఆధారంగానే మద్రాస్ హైకోర్టు తీర్పు వెల్లడించింది. అయితే సుప్రీం కోర్టు మాత్రం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.. "కేవలం ఒక నేతను, ఒక పార్టీనే పిటిషనర్ లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉద్దేశాలు మేం అర్థం చేసుకోగలం. ఒకవేళ రాజకీయ నిధుల దుర్వినియోగంపై గనుక పిటిషనర్ ఆందోళన చెందితే.. ఆ పథకాల విషయంలో ఆయన కోర్టును ఆశ్రయించొచ్చు. కానీ, ఆయన అలా చేయలేదు. పైగా తన అభ్యంతరాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లిన మూడు రోజులకే ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పోరాటాల కోసం కోర్టును వాడుకోవద్దు. అందుకే కింది కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌నూ(ఇంకా విచారణ దశలో ఉంది కాబట్టి) మేమే కొట్టిపారేస్తున్నాం" అని సీజే బెంచ్ వ్యాఖ్యానించింది. వారం లోగా తాము విధించిన ఈ సొమ్మును ప్రభుత్వానికి జమ చేయాలని షణ్ముగాన్ని.. అదే సమయంలో ఆ సొమ్మును పేద ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని తమిళనాడు ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ పిటిషన్‌కు సంబంధించిన సుప్రీం కోర్టులో డీఎంకే ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ పీఎస్ రామన్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, డాక్టర్ ఏఎం సింఘ్వీలు హాజరయ్యారు. అన్నాడీఎంకే తరఫున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వాదనలు వినిపించారు.

# అందువల్లే మోదీ ట్రంప్ వ్యాఖ్యలకు అడ్డు చెప్పట్లేదు



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్‌పై గణనీయంగా టారిఫ్‌లు పెంచుతానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. వీటిపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఈసందర్భంగా మోదీ చేతులు కట్టేశారంటూ ఎద్దేవా చేశారు. అమెరికాలో అదానీపై విచారణ జరుగుతుంది కాబట్టి.. టారిఫ్‌లపై ట్రంప్ పదేపదే బెదిరింపులకు పాల్పడినా మోదీ మౌనంగా ఉండిపోయారని రాహుల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మోదీ, అదానీ, అంబానీలను ఉద్దేశిస్తూ రష్యా చమురు ఒప్పందాల ఆర్థిక వ్యవహారాలు బయటపడతాయని వ్యాఖ్యానించారు. మోదీ చేతులు కట్టేశారంటూ విమర్శించారు. రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తుండటంతో భారత్‌పై ట్రంప్ మండిపడుతున్నారు. ఇప్పటికే 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈక్రమంలోనే భారత్ మంచి భాగస్వామి కాదంటూ టారిఫ్‌లను గణనీయంగా పెంచుతానని మరోసారి హెచ్చరికలు చేశారు. అయితే, ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. అమెరికా కూడా మాస్కో నుంచి దిగుమతులు చేసుకుంటున్న విషయాన్ని గుర్తుచేసింది. రసాయనాలు, ఎరువులు వంటివి కొనుగోలు చేస్తోందని దుయ్యబట్టింది. అలాంటప్పుడు భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం అసంబద్ధం అని స్పష్టంచేసింది. మరోవైపు.. ట్రంప్ హెచ్చరికలపై మోదీ స్పందించకపోవడంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్‌తో మోదీ కౌగిలింతల దౌత్యం కుప్పకూలిందంటూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు.

# ఆ ఓటర్ల వివరాలు వెల్లడించండి: ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు






**న్యూఢిల్లీ:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే డిలీట్ చేసిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ సిర్ ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఓ కాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారం లోగా రిప్లై నమోదు చేయాలని, ఏడీఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏ విషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. డిలీటైన 65 లక్షల ఓటర్లు మరణించార లేక శాశ్వతంగా ఇండ్లు మారారా.. అన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఏడీఆర్ తన అప్లికేషన్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికి ఉన్నట్లు నిరూపిస్తే, ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.

# ఉచిత బస్సుల్లో చార్జీల వసూలా..?

**సామాజిక మాధ్యమాల్లో ఓ మహిళ పోస్ట్**

**తమిళనాడు ప్రభుత్వం వివరణ**



అన్నానగర్: తమిళనాడు ప్రభుత్వం 'విడియల్ ప్రయాణం' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా మహిళలు సాధారణ ఛార్జీల సిటీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఈ స్థితిలో మహిళలు ప్రయాణించడానికి ఛార్జీలు లేవని రాసి ఉన్న బస్సు నుంచి డబ్బు తీసుకొని పురుషులకు మహిళలకు టిక్కెట్లు ఇస్తున్నారు. ఇది ఏమిటి? అని ఓ మహిళ తన సోషల్ మీడియా పేజీలో టికెట్‌తో పోస్ట్ చేసింది. తిరుచ్చి నుంచి ముసిరి వరకు పురుషుడికి రూ. 42, ఇద్దరు వ్యక్తులకు రూ. 84 అని అందులో పేర్కొంది. చాలా మంది దీనిని షేర్ చేశారు. కొందరు తమిళనాడు ప్రభుత్వాన్ని కూడా విమర్శించారు. దీని తరువాత, తమిళనాడు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ విషయంలో, తమిళనాడు ప్రభుత్వ అధికారిక సోషల్ మీడియా ఖాతా ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫీస్ ఓ పోస్ట్‌ను పోస్ట్ చేసింది. ఆ ఫోటోలో ఉన్న బస్సు విడియాల్ ట్రావెల్ స్కీమ్ కింద ఉన్న బస్సు కాదు. ఇది తిరుచ్చి నుంచి ముసిరికి వెళ్లే %-%4 సబర్బన్ బస్సు (నీలం రంగు). దీనికి ప్రయాణ రుసుము ఉంది. ఎలక్ట్రానిక్ టికెట్‌లో ప్రయాణికుల వివరాలు స్త్రీ అని కాకుండా పురుషుడు అని పేర్కొంటూ బస్సు కండెక్టర్ పొరపాటున టికెట్ జారీ చేశారని బిజినెస్ పార్టనర్‌షిప్ (సేలం సబర్బన్ బస్) డిప్యూటీ మేనేజర్ తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని అని సూచించారు.

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు




**ఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. తియాంజిన్ వేదికగా ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సదస్సులో ఆయన పాల్గొననున్నారు. గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతేడాది కజాన్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయిన విషయం తెలిసిందే. తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. 2019లో చివరిసారిగా చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరిగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది. చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన 'షాంఘై సహకార సంస్థ' సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించిన భారత్.. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించింది. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్న సంగతి తెలిసిందే. మరోవైపు భారత్‌పై సుంకాలు విధించిన ట్రంప్.. రష్యాతో ముడిచమురు కొనుగోలును తీవ్రంగా వ్యతిరేకిన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో రష్యా మాత్రం భారత్‌కు మద్దతుగా నిలుస్తోంది. ఇదే సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తాజా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.జ

## ఉత్తరాఖండ్ జలప్రళయం..



ఉత్తరాఖండ్ జలప్రళయంతో అక్కడికి వెళ్లిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది. వారిలో ఓ దంపతులకు చెందిన బంధువు మీడియాతో మాట్లాడుతూ.. తాను వారితో మాట్లాడి ఒకరోజు గడిచిందన్నారు. తాము మాట్లాడినప్పుడు వారు ఉత్తరకాశీ నుంచి ఉదయం 8.30కు గంగోత్రికి బయల్దేరినట్లు వెల్లడించారని ఆయన తెలిపారు. ఆ తర్వాత వారి మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయని, ఆ తర్వాత నుంచి వారితో ఎలాంటి కాంటాక్ట్ లేదని చెప్పారు. ఫోన్లలో బ్యాటరీ అయిపోయిందా, లేదంటే వారున్నచోట సిగ్నల్ లేదా, మరేదైనా జరిగిందా అనేది అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తంచేశాడు. అతడు చెప్పిన వివరాల ప్రకారం.. హరిద్వార్‌కు చెందిన ఓ ట్రావెల్ ఏజెన్సీ 10 రోజులపాటు ఉత్తరాఖండ్ ట్రిప్ ఏర్పాటు చేసింది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ధరాలీ కీలకమైన స్టాప్. అదేసమయంలో మంగళవారం అక్కడ భారీగా మెరుపు వరద విరుచుకుపడింది. క్షణాల్లో భవనాలు మట్టి కింద కూరుకుపోయాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. డజన్ల మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. వారి జాడ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## ఏఐతో ఉద్యోగాలు పోవు




**ముంబై :** కృత్రిమ మేధస్సు భవిష్యత్తులో ఉద్యోగాలను కష్టతరం చేస్తుందని చాలా మంది భావిస్తుంటే, ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా మాత్రం దీనిపై భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏఐ కేవలం ఉద్యోగాలను తీసివేయదని.. బదులుగా పని తీరును పూర్తిగా మెరుగు పరిచి.. సరికొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపారు. ఈ విషయమై ఆయన సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ మార్పుకు అనుగుణంగా మనం సిద్ధంగా ఉండాలని, నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన యువతకు సూచించారు.ఆర్‌పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా ఎక్స్ వేదికగా చేసిన తన పోస్ట్‌లో.. ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందనే అంతా ఆందోళన చెందుతున్నారని గుర్తు చేశారు. కానీ ఏఐ ప్రస్తుతం జరుగుతున్న పనిని మార్చేసి అందులో నూతనత్వం తీసుకు వస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐ కారణంగా భవిష్యత్తులో మూడు ప్రధాన కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని స్పష్టం చేశారు. అందులో ఒకటి ప్రాంప్ట్ ఇంజనీర్, రెండోది ఏఐ ప్రొడక్ట్ మేనేజర్, మూడోది ఏఐ ఎథిక్స్ స్పెషలిస్ట్ అని తెలిపారు. అలాగే కార్యాలయాలు నేటిలా కాకుండా వాటి రూపురేఖలే పూర్తిగా మారిపోయే అవకాశం ఉందన్నారు. స్మార్ట్ వర్క్ చేసేవారు వీటిలో బాగా రాణిస్తారని.. అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రస్తుతం గోయెంకా చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ కావడంతో.. అనేక మంది స్పందిస్తున్నారు. తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. చాలా మంది నెటిజన్లు ఏఐ భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక నెటిజన్.. "ఏఐ ఉద్యోగాలను తగ్గిస్తుందని భయపడటం సరికాదు, అది కొత్త మార్గాలను తెరుస్తుంది" అని పేర్కొన్నారు. మరొకరు ఏఐ వల్ల అన్ని రంగాల్లో ఉత్పాదకత పెరుగుతుందని, తద్వారా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెంది కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని అభిప్రాయపడ్డారు.వెంఛర్ క్యాపిటలిస్ట్ వినోద్ ఖోస్లా లాంటి ప్రముఖులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏఐ ట్యూటర్ల రాకతో సాంప్రదాయ కాలేజ్ డిగ్రీలకు ప్రాముఖ్యత తగ్గుతుందని.. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా విద్య లభిస్తుందని ఆయన అంచనా వేశారు. మొత్తానికి భవిష్యత్ పని ప్రపంచంలో విజయం సాధించాలంటే ఏఐకి అనుగుణంగా మారడం మరియు కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం అత్యంత అవసరం అని ఈ అభిప్రాయాలు స్పష్టం చేస్తున్నాయి.

# 2.62 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

-మొదటిపేజీ తరువాయి

బాలికలు ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా వెంచర్స్ %డ% రిసార్ట్స్ లిమిటెడ్‌కు తిరుపతిలో "ది టెంపుల్స్ ఆఫ్ ఇండియా" థీమ్ పార్క్ ప్రాజెక్ట్ కోసం 2012లో పేరూరు గ్రామంలో 38 ఎకరాల భూమి కేటాయించబడింది. ఈ భూమిలో నుండి 30.32 ఎకరాలు కంపెనీకి అప్పగించిన తరువాత, 2021లో ఆ భూమిలో 20 ఎకరాలను ఓబెరాయ్ గ్రూప్‌కు రిసార్ట్ నిర్మాణానికి కేటాయించారు. అయితే తిరుమల పవిత్రత, స్థానిక ప్రజల ఆందోళనల కారణంగా, టీటీడీ బోర్డు 2024లో ఓబెరాయ్ గ్రూప్‌కు భూమి కేటాయింపును రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. స్థానిక ప్రజలు మరియు ధార్మిక సంస్థలు కూడా ముఖ్యమంత్రిని ఇదే విషయంలో కోరినందున దీనిపై ప్రభుత్వం 2025 ఏప్రిల్‌లో 35 ఎకరాల టీటీడీ ప్రత్యామ్నాయ భూమితో ఏపీటీటీ భూమిని మార్చుకోవడానికి అంగీకారం.

ప్రభుత్వం 2024లో కొత్త ఎక్సైజ్ పాలసీ జారీ చేసిన తరువాత రాష్ట్రంలో 3,736 ఏ 4 మద్యం దుకాణాలకు పర్మిట్ రూమ్స్ అనుమతి లేకుండా పోయింది. దీని వల్ల కష్టమర్లు ఫుట్ పాత్, పార్కులు, రోడ్లపై బహిరంగంగా మద్యం సేవించడంతో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. గత సంవత్సరంలో 2.77 లక్షల పబ్లిక్ డ్రింకింగ్ కేసులు నమోదయ్యాయి, కేవలం 2025 జనవరిలోనే 1.40 లక్షల కేసులు నమోదైనవి. నెలకు 200 యూనిట్ల వరకు కనెక్షన్‌కు దాదాపు రూ.2,045.15 రేటు ప్రకారం, కేటగిరీ-%××% సర్వీస్ కనెక్షన్లతో 40,808 నమోదైన సెలూన్లకు అవసరమైన నెలకు రూ.8.35 కోట్లు ఆర్థిక అవసరం,సంవత్సరానికి రూ.100.20 కోట్లు (దాదాపు రూ.100 కోట్లు) అని అంచనా వేయబడింది. ప్రస్తుత మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు, 2023లో %+.ా వీం బీ.\&.38, +.ా. (×ద) ఇవజా., ని%.30.03.2023ను రద్దుపరచి, దాని స్థానంలో కొత్తగా రూపొందించిన "కాంప్రహెన్సివ్ %ా% మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025" ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

కొత్త సమగ్ర, సమీకృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025కు కేబినెట్ ఆమోదం కోరుతూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తద్వారా, రాష్ట్ర హెడ్ క్వార్టర్స్, పబ్లిషింగ్ సెంటర్లు మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు చేయడం కోసం ఉన్న ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ స్థానంలో క్రొత్తగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025 అమలులోకి రానుంది.

దీనిలో ముఖ్యంగా, రాష్ట్రంలోని వివిధ జర్నలిస్టు సంఘాలు అభ్యర్థించిన మేరకు నూతనంగా రూపొందించిన మీడియా నిబంధనలలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్



జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులకు అర్హత మేరకు రాష్ట్ర, జిల్లా అక్రిడిటేషన్ కమిటీలలో స్థానం లభించనుంది.

చిన్న వార్తాపత్రికల కేటగిరీకి చెందిన జర్నలిస్టులకు సహేతుక సంఖ్యలో అక్రిడిటేషన్లను మంజూరు చేసే సౌకర్యం కల్పించేందుకు ఎంపానెల్డ్ మరియు నాన్-ఎంపానెల్డ్ కేటగిరీలుగా చిన్న వార్తాపత్రికల వర్గీకరణ చేయడం జరిగింది. ప్రభుత్వ పథకాలు మరియు కార్యక్రమాలపై సమాచారాన్ని పొంది దానిని ప్రజలకు వ్యాప్తి చేయడానికి మీడియాకు అక్రిడిటేషన్ సౌకర్యం అందించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. ఇది ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు విస్తరించబడుతుంది మరియు ఆంధ్రప్రదేశ్ అధికార పరిధిలో ఉంటుంది.

ఎంతో కాలంగా జర్నలిస్టులు, వారి సంఘ ప్రతినిధులలో నెలకొన్న పలు మీమాంసలు ఈ క్రొత్త మీడియా రూల్స్ వలన తొలగనున్నాయి. క్రొత్త మీడియా అక్రిడిటేషన్ నిభందనల ప్రకారం అతిత్వరలో అక్రిడిటేషన్ మంజూరు ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే, రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల నియామకం జరగనుంది. సోషల్ మీడియాకి సంబంధించి కూడా ఒక పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. నిషేధం అమలులో ఉన్నప్పటికీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఆంధ్రప్రదేశ్‌లో తమకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) పోలీస్ ఇన్ఫార్మర్లు అని పేరుతో పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు (%ాా=%) జిల్లాలలో ప్రభుత్వ ఆస్తులను దెబ్బతీయడంతో పాటు తెలంగాణ, ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన వారి కేడర్‌లతో కలిసి విద్రోహకర కార్యకలాపాలు కొనసాగిస్తోంది. 2024 ఆగస్టు నుండి ఇప్పటి వరకు నిషేధ కాలంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) 9 నేరాలు చేసింది. పుట్టపర్తి, మొవ్వ, గన్నవరం, గాజువాక, తిరుపతి తదితర ఐదు (5) అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన మంజూరు చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, పుట్టపర్తి 2. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, మొవ్వ 3. అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, గన్నవరం 4. %ు×××% అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు, గాజువాక 5. తిరుపతిలోని రెడ్ సాండర్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కేసుల విచారణ కోసం తిరుపతిలో జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కేడర్‌లో ప్రత్యేక కోర్టు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (%జ్రీ.ా.జ%.) లోని సెక్షన్ 25 మరియు భారతీయ నాగరిక సురక్ష సంహిత (%డీబీా%), 2023 లోని సెక్షన్ 20 ప్రకారం, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులలో ప్రాసిక్యూషన్‌ను అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిర్వహించాలి. ప్రతి క్రిమినల్ కోర్టులో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి మరియు ప్రాసిక్యూషన్లను నిర్వహించడానికి ఒక ప్రాసిక్యూటింగ్ అధికారి ఉండాలి.

సబ్‌కమిటీ సిఫార్సుల ఆధారంగా 2025-28 బార్ పాలసీని ఆమోదించేందుకు ఎక్సైజ్ శాఖ చేసి ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

సమగ్ర ఎక్సైజ్ పాలసీ ముసాయిదాను సిఫార్సు చేయడానికి %+.ా ౯. బీ%. 582 ద్వారా ఏర్పాటు చేయబడిన క్యాబినెట్ సబ్-కమిటీ, రెవెన్యూ (ఎక్సైజ్) విభాగం, ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలు, వాటాదారుల ప్రాతినిధ్యాలకు సంబంధించి ప్రస్తుత బార్ విధానాన్ని అధ్యయనం చేయడం జరిగింది.

గత విధానం ప్రకారం 3 సంవత్సరాల లైసెన్స్ వ్యవధి (2022-25) ఉన్న ప్రస్తుత బార్ విధానం వేలం పద్ధతిపై ఆధారపడి ఉంది మరియు 840 బార్లు వేలం వేయబడ్డాయి. ఆ పాలసీ గడువు 31-08-2025న ముగుస్తుంది. ఆ పాలసీ ప్రకారం బార్లు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన పరిస్థితుల్లో నూతన బార్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రక్కరాష్ట్రాల్లోని బార్ పాలసీని పరిశీలించి ఈ నూతన పాలసీని రూపొందించడం జరిగింది. లాటరీ ద్వారా బార్లను కేటాయించడం, కనీసం నాలుగు దరఖాస్తులు వస్తేనే ఈ విధానాన్ని అనుసరించడం జరుగుంది. బిజినెస్ అవర్స్ ను కూడా ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు అనుమతించడం జరిగింది. మొత్తం 840 బార్లలో 10 శాతం బార్ లను కల్లుగీత కార్మికుల సంక్షేమార్థం 50 శాతం ఫీజుతో రిజర్వు చేయడం జరిగింది. ఈ లైసెన్సు తే.1.9.2025 నుండి తే.31.8.2028 వరకు అమల్లో ఉంటుంది. బార్ల బిజినెస్ అవర్సు ఉదయం 10.00 నుండి రాత్రి 11.00 వరకూ అనుమతించడం జరిగింది.

రేపు జరుగనున్న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులకు ప్రభుత్వం పలు రాయితీలను ప్రకటించడం జరిగింది. చేనేత మరియు జౌళి రంగాన్ని పటిష్ట పర్చి తద్వారా చేతి మగ్గాలకు నెలకు రెండు వందలు మరియు పవర్ లూంకు ఐదు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు, %న్జ్% పై ఐదు శాతం రాయితీ మరియు చేనేత సహకార పరపతి సంఘాలకు థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటుకై చేనేత మరియు జౌళి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

## ఓటమి తప్పదనే పులివెందులలో టీడీపీ గూండాల అరాచకాలు

-మొదటిపేజీ తరువాయి

ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో టీడీపీ గూండాలు బరి తెగించారు. పోలీసులు చూస్తుండగానే.. ఎమ్మెల్సీ, వైఎస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్‌పై దాడికి దిగారు. ఈ దాడిలో మరో నేత వేల్పుల రాము కూడా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఇద్దరినీ ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహా పలువురు పార్టీ నేతలు బాధితుల్ని పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ ఇద్దరితో పాటు టీడీపీ నేత బీటెక్ రవి అనుచరుల దాడిలో గాయపడ్డ సురేష్ రెడ్డి, అమరేశ్వర్ రెడ్డిలతోనూ వైఎస్ జగన్ ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## 20లక్షల మందికి ఉపాధి అవకాశాలు

**విజయవాడ:** సమాజంలో నిత్యం మార్పులు వస్తున్నాయని, వాటిని స్వీకరిస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలుంటాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లో మరింత నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ ఐటీఐలను దత్తత తీసుకొని, ఆధునిక సాంకేతికతపై శిక్షణ ఇస్తున్నాయని తెలిపారు. "20లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నాం. నా పాదయాత్రలో ఎక్కడ చూసినా మహిళా శక్తిని కనిపించారు. కియా పరిశ్రమ వేలమంది మహిళలకు ఉపాధి దొరికింది. పిల్లలను బాగా చదివించుకునేందుకు మహిళలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు చేస్తేనే ఇంటా బయటా వారికి గౌరవం పెరుగుతుంది"అని మంత్రి లోకేశ్ అన్నారు.

## జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కూటమి

-మొదటిపేజీ తరువాయి

కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను కైవసం చేసుకుంది. ఈ రోజు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

## అన్నదాతల్లో అయోమయం

-మొదటిపేజీ తరువాయి

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల్లో.. ఒక దానికి లబ్ది చేకూరి, మరో పథకం వర్తించని రైతులు, రైతు సేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కానీ, వారి సందేహాలను నివృత్తి చేసే వారు కానరావడం లేదు. రెండు పథకాలకు ఒకే లబ్దిదారుల జాబితా లేదని అధికారులు చెప్పకనే చెబుతున్నారు. పీఎం కిసాన్ పథకానికి 2019 వెబ్ ల్యాండ్ ప్రకారం లబ్దిదారులను గుర్తించారని, సుఖీభవ పథకానికి 2005 జూన్ నాటి వెబ్ ల్యాండ్ ప్రకారం లబ్దిదారుల ఎంపిక జరిగిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

**ఈకేవైసీ మతలబు ఏమిటో?**

ఈకేవైసీ కాలేదని, ఇంటి మ్యాపింగ్ జరగలేదని, 1బీ నమోదు కాలేదని తదితర అంశాలతో అర్హులైన రైతుల పేర్లను అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారుల జాబితా నుంచి అధికారులు తొలగించారు. ఇక్కడ తొలగించిన లబ్దిదారులకు పీఎం కిసాన్ పథకం వర్తించింది. వీరి బ్యాంకు ఖాతాలకు రూ.2 వేలు జమ కావడం గమనార్హం. ఈకేవైసీ పీఎం కిసాన్ పథకానికి ఉంది. అయితే అక్కడ ఉన్న ఈకేవైసీ.. సుఖీభవకు ఎందుకు కాలేదు.? రెండు ఈకేవైసీలు ఒకటి కాదా అని లబ్దిదారులు ప్రశ్నిస్తున్నారు. మ్యాపింగ్ అయిన లబ్దిదారులకు కూడా సుఖీభవ వర్తించలేదు. ఇలాంటి వారు కూడా వేలల్లోనే ఉన్నారు.

**మూడు జిల్లాల్లో బాధితులు ఇలా..**

పల్నాడు జిల్లాలో 37,681, బాపట్ల జిల్లాలో 17,241, గుంటూరు జిల్లాలో 13,942 మంది రైతులు పీఎం కిసాన్ నన్ను కోల్పోయారు. మూడు జిల్లాల్లో 68,864 మంది రైతుల ఖాతాలకు అన్నదాత సుఖీభవ తొలి విడత నగదు రూ.5 వేలు జమ కాలేదు. అలాగే పీఎం కిసాన్ పథకం లబ్ధిపొందిన వారు కూడా.. సుఖీభవకు దూరమయ్యారు. కూటమి ప్రభుత్వం ఏటా రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తానని హామీ ఇచ్చింది. రెండు పథకాల జాబితాలను పరిశీలించి.. అర్హులకు రెండు పథకాల సొమ్ము ఇచ్చేలా చర్యలు తీసుకుంటేనే... ప్రభుత్వ హామీ నెరవేరుతుంది.

## అమరావతిలో పెరిగిన రియల్ ఎస్టేట్

**విజయవాడ :** అమరావతి రాజధానినిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చాలా రకాల ప్రాజెక్టుల పనులు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. మరోవైపు ప్రైవేటు కంపెనీలు సైతం తమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం పార్లమెంటులో చట్టం చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి రాజధానికి గతంలో ఎదురైన పరిణామాలు? భవిష్యత్తులో ఎదురు కాబోవని అంతా భావిస్తున్నారు. ఇటువంటి తరుణంలో అమరావతి రాజధాని లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం విశేషం. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు వస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు తో పాటు కృష్ణా జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీఅందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగానే సాగాయి. పెద్ద ఎత్తున వెంచర్లు కూడా పడ్డాయి. అంతేకాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. వెంచర్లలో ప్లాట్లను కూడా కొనుగోలు చేశారు. దీంతో అప్పట్లో రియల్ ఎస్టేట్ భారీ స్థాయిలో ముందుకు సాగింది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ముందుకు సాగింది. కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. మూడు రాజధానుల అంశం తెరపైకి రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రశ్నార్థకంగా మారిపోయింది. కనీస కార్యకలాపాలు నిలిచిపోవడంతో అమరావతి అటవీ ప్రాంతంగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం అమాంతం పడిపోయింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టినవారు తీవ్రంగా నష్టపోయారు.వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతి రాజధానిని కొనసాగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన అనూహ్యంగా చంద్రబాబును దృష్టిలో పెట్టుకుని మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. 2020లో మూడు రాజధానుల ప్రతిపాదన చేయడంతో ఒక్కసారిగా అమరావతిలో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఆ తరువాత వ్యాపార వర్గాలు హైదరాబాదును ఎంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం వ్యాపారులను స్వాగతించింది. అప్పట్లో ఏపీలో జగన్ ఉంటే అమరావతి రాజధాని నిలుస్తుందా అనేది వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. గత ఐదు సంవత్సరాల్లో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వెయ్యలేదు. దీంతో దాదాపు 50 వేల ఎకరాల భూములు అడవిలా మారిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టింది. వాస్తవానికి టీడీపీ కూటమి వచ్చిన వెంటనే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు.

# పవర్ బ్రోకర్‌గా వెంకటేష్ నాయుడు

**తిరుపతి :** వెంకటేష్ నాయుడు మామూలోడు కాదు. అన్ని పార్టీలు, సినిమా వాళ్లతో అతనికి సంబంధాలున్నాయని ఫొటోలు వెల్లడిస్తున్నాయి. అతను ఒక పవర్ బ్రోకర్ గా చెబుతున్నారు. వెంకటేష్ నాయుడు ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద దుమారం రేపుతున్నాడు. రెండు రోజులుగా ఇతని చుట్టూనే రాజకీయం నడుస్తోంది. అటు వైసీపీకి ఇటు టీడీపీ మధ్య మాటల యుద్ధానికి కేంద్ర బిందువు అయ్యాడు.చెవిరెడ్డి అనుచరుడిగా ప్రచారం జరుగుతోన్న ఈ వెంకటేష్‌నాయుడు, రెండు రోజుల క్రితం నోట్ల కట్టలను లెక్కిస్తున్న వీడియో వైరల్ అయింది. దాదాపు 35 కోట్ల రూపాయల నగదు ను లెక్కించే వీడియో బయటపడటంతో ఎవరీ వెంకటేశ్ నాయుడు అన్న చర్చ జరుగుతుంది. వెంకటేశ్ నాయుడు చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి. అతను ప్రయివేటు ఫైట్ లలో తిరుగుతూ పారిశ్రామికవేత్తలకు కావాల్సిన పనులు చేయించిపెడుతూ టాడు. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఫొటోలు దిగడంతో పాటు వారిని మంచి చేసుకోవడం వెంకటేష్ నాయుడు కు వెన్నతో పెట్టిన విద్య. అయితే వెంకటేష్ నాయుడు లెక్కిస్తున్న 35 కోట్ల రూపాయల క్యాష్ ఎవరికి చెందిందన్న దానిపై లోతుగా సిట్ అధికారులు విచారిస్తున్నారు. లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అనుచరుడుగా ఉన్నారు. రెండు వేల నోట్లు ఉండటంతో... కానీ ఈ నోట్ల కట్టల్లో రెండు వేల రూపాయల నగదు కూడా ఉండటంతో ఇది ఎప్పుడు తీసిన వీడియో అన్న దానిపై చర్చ జరుగుతుంది. రెండు వేల కోట్ల రూపాయల నోట్ల రద్దయిన తర్వాత తీసిన ఫొటోనా? అంతకు ముందు తీసిన ఫొటానా? అని అనుమానిస్తున్నారు. ఎన్నికలకు ముందు సందిగ్గంలో పట్టుబడిన క్యాష్ కూడా వెంకటేష్ నాయుడు నిందితుడిగా ఉన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కు సంబంధించిన నగదా? లేక మరిదైనా క్యాషా? అన్న కోణంలో సిట్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, సెలబ్రిటీలతో సత్సంబంధాలు పెంచుకుంటూ నగదును మళ్లించడంలో వెంకటేష్ నాయుడు దిట్టగా పేరుపొందారు టున్నారు. ఎవరు అధికారంలో ఉంటే...? 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలకు వెంకటేష్ నాయుడు చేరువయ్యాడు. వారికి అనుకూలంగా పనిచేశాడంటున్నారు.



తర్వాత 2024లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే టీడీపీ నేతలతో కూడా కలసి తిరగడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. వారితో కూడా దిగిన ఫొటోలు ఇప్పుడు వైసీపీ సోషల్ మీడియాలో పెడుతున్నారు.లిక్కర్ డబ్బులను దాచడం, తరలించడంలో వెంకటేష్ నాయుడు కీలకపాత్ర పోషించారని, చెవిరెడ్డి సహా వైసీపీలో కీలక నేతలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయని టీడీపీ విమర్శలు చేస్తోంది. అయితే టీడీపీ విమర్శలకి వైసీపీ రివర్స్ ఎటాక్ స్టార్ట్ చేసింది.కేవలం వైసీపీ నేతలతోనే కాదు, టీడీపీ సహా పలు పార్టీల కీలక నేతలతో ఈ వెంకటేష్ నాయుడు ఫోటో దిగారు. కేంద్ర మంత్రులు, టీడీపీ నాయకులు, బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు జగన్‌తోనూ ఫోటోలు దిగారాయన. ఈ ఫోటోలను విడుదల చేసి.. టీడీపీకి కౌంటర్ ఇస్తోంది వైసీపీ.వెంకటేష్ నాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అందరితోనూ సన్నిహితంగా ఉంటారని వైసీపీ చెప్తోంది. అతని వ్యాపారానికి సంబంధించిన డబ్బును.. లిక్కర్ డబ్బు అంటూ ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. అది లిక్కర్ డబ్బు అయితే, ఎన్నికల్లో పంచింది అయితే, 2 వేల రూపాయల నోట్లు ఎందుకు ఉంటాయని వైసీపీ ప్రశ్నిస్తోంది. అయితే.. వెంకటేష్‌నాయుడు కి వైసీపీతోనే లింకులు ఉన్నాయని అధికార కూటమి వాదిస్తోంది.దీంతో అసలు లిక్కర్ వివాదం కాస్తా పక్కకు వెళ్లి.. వెంకటేష్ నాయుడు ఎవరి అనుచరుడు అనే చర్చ నడుస్తోంది. మీవాడు అంటే మీ వాడు అంటూ వైసీపీ టీడీపీ విమర్శలు చేసుకుంటుంటే ఎవరి వాడో త్వరలో కోర్టులో తెలుస్తుందని అంటోంది సిట్.అయితే ఇతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని పనులు చేయించుకుంటూ, చేసి పెడుతూ వారికి లబ్ది చేకూరుస్తుంటాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వెంకటేష్ నాయుడు ను విచారిస్తే తప్ప పూర్తి విషయాలు వెలుగుచూసే అవకాశాలు లేవంటున్నారు. అయితే ఇతని బ్యాక్ గ్రౌండ్ చూసి పోలీసు అధికారులే బిత్తరపోతున్నారు. రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. మొత్తం మీద భారీ నగదుతో ఉన్న వెంకటేష్ నాయుడు వీడియో వైరల్ గా మారింది

## ఆగస్టు 19నుంచి పీ4


**తిరుపతి :** ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఆగస్ట్ 19 నుంచి ఏపీలో పీ-4 కార్యక్రమం అమలు కానుంది. ఈ విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పీ-4 కార్యక్రమం కింద ఇప్పటికే మార్గదర్శులు, బంగారు కుటుంబాల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఇప్పటి వరకూ సుమారుగా లక్ష మంది మార్గదర్శులను, 9 లక్షల 37 వేల బంగారు కుటుంబాలను ఏపీ ప్రభుత్వం గుర్తించింది. అయితే మార్గదర్శుల ఎంపికలో బలవంతం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆగస్ట్ 19 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కార్యక్రమం అమల్లోకి రానుంది. ఆగస్ట్ 19 నుంచి పీ-4 కార్యక్రమం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పీ-4 కార్యక్రమం అమలుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయం వేదికగా జరిగిన సమీక్షా సమావేశంలో సీఎంతో పాటుగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అలాగే మార్గదర్శుల ఎంపికలో వ్యతిరేకత రాకుండా చూడాలని చంద్రబాబు సూచించారు.మరోవైపు పీ-4 కార్యక్రమం కింద సంపన్న వర్గాలలోని 10 శాతం మంది.. అట్టడుగున ఉన్న 20 శాతం వర్గాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడటమే దీని ముఖ్య ఉద్దేశం. దత్తత తీసుకునే వారిని మార్గదర్శులు అని.. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పేర్కొంటారు.

## సంపాదకీయం

# నేతన్న చేనేత హస్త నైపుణ్యానికి సలాం

మానవుడి కనీస అవసరాలు కూడు, గూడు, గుడ్డ అని మనకు తెలుసు. వ్యవసాయం తర్వాత అతి పెద్ద పరిశ్రమగా చేనేత హస్తకళలకు గుర్తింపు ఉన్నది. పుట్టిన నాటి నుండి గిట్టే వరకు మన శరీరం మీద వస్త్రాలు తప్పనిసరి. మనం ధరించే వస్త్రాలు మన మానసిక, శారీరక, ఆర్థిక, సామాజిక, వ్యక్తిత్వ గుణాల స్థాయిని రుజువు చేస్తాయి. పంచె కట్టులో పురుషులు, చీర కట్టులో స్త్రీలు అందంగా, హుందాగా, ఆకర్షణీయంగా, సాంప్రదాయం ఉట్టిపడే విధంగా కనుపిస్తారు. నేతన్న చేతుల్లో మాయాజాలం ఫలితంగా సప్తవర్ణ సింగిడి రంగులు వస్త్రాలకు అందాల విందులు ఆరబోస్తాయి. నేతన్న సృజన, దారం పోగును నాట్యం చేయించగల హస్తకళా నైపుణ్యం సదా అభినందనీయం. నాడు విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించడానికి సంకేతంగా గాంధీ గారు నూలు వడికే రాట్నం ముందు కూర్చొని ప్రచారం చేయడం చూసాం. నాటి చేనేత వస్త్రాల నుంచి నేటి ఆధునిక సాంకేతిక యంత్రాల వినియోగం వరకు వస్త్ర పరిశ్రమ ఊహించనంతగా అభివృద్ధి చెందడం చూస్తున్నాం. సిరిసిల్ల నేతన్న వస్త్రాలు, మంగళగిరి చీరలు, బెనారస్ వస్త్ర వెలుగులు, ధర్మవరం ధగధగలు, కోట చీరల కమనీయాలు కలంకారీ కళాకాంతుల వస్త్ర రంగులు నేటికీ మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తూనే ఉన్నాయి. అనాదిగా గ్రామీణ ప్రజానీకానికి జీవనోపాధిని కల్పిస్తున్నది. ఒక దారపు పోగు భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపదకు నిదర్శనంగా నిలుస్తున్నది. దేశ సామాజిక–ఆర్థిక సుస్థిరాభివృద్ధికి చేనేత పరిశ్రమ ఊతం ఇస్తున్నది. స్వతంత్ర భారతంలో చేనేత హస్తకళల ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, నేతన్నల సమస్యలకు పరిష్కారాలను వెతకడం, మన చేనేతకు అంతర్జాత గుర్తింపుకు ప్రయత్నాలు చేయడం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని 2015 నుంచి భారత కేంద్ర ప్రభుత్వం చొరవతో ప్రతి ఏట 07 ఆగష్టున "జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హాండ్లూమ్ డే)" పాటించడం జరుగుతున్నది. 07 ఆగష్టు 1905న బెంగాల్ విభజనలను చేసిన బ్రిటీష్ నిర్ణయానికి వ్యతిరేకంగా కలకత్తాలో మొదలైన "స్వదేశీ ఉద్యమం" ప్రారంభానికి గుర్తుగా ఈ దినోత్సవం 07 ఆగష్టున నిర్వహించుకోవడం ముదావహం. నేడు మన చేనేత హస్తకళల పరిశ్రమతో పాటు దాని అనుబంధ రంగాల్లో దాదాపు 70 శాతం మంది మహిళలు శ్రమ చేయడం జరుగుతున్నది. భారత చేనేత పరిశ్రమపై 32 లక్షల కుటుంబాలు ఆధారపడడంతో పాటు 4.33 మిలియన్ల ఉద్యోగ ఉపాధులు కల్పించడం కొనసాగుతున్నది. నేతన్నల ఆదాయాన్ని మెరుగు పరచడంతో పాటు వారిని శక్తివంతులుగా మార్చడానికి వేదికగా ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది. దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలకు చెందిన 125 చేనేత సంస్థలు, 1,246 చేనేత క్లస్టర్లు నేటి జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుతుంటున్నాయి. ఆంధ్రలో 98, తెలంగాణలో 34 క్లస్టర్లు ఉన్నాయి. ప్రపంచ వస్త్ర పరిశ్రమ ఉత్పత్తుల్లో 6.9 శాతం భారతదేశమా ఉత్పత్తి చేస్తున్నది. చైనా మాత్రం 52 శాతానికి పైగా సడవస్త్ర మార్కెట్‌ను కైవసం చేసుకున్నది. చేనేత వస్త్రాల ఉత్పత్తుల్లో 95 శాతం భారతదేశమా అందిస్తున్నది. మన దేశ ఆచారాలు, వారసత్వాలను బట్టి నేతన్న చూపిస్తున్న హస్తకళా నైపుణ్యాల ప్రదర్శన వల్ల చేనేత వస్త్రాలకు ఆదరణ పెరుగుతోంది. నేతన్న కళ్లల్లో సంతోషం వర్షించాలంటే ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలి. నాటి చేనేత పరిశ్రమ తక్కువ పెట్టుబడి, స్వల్ప శక్తి వినియోగం, కాలంతో పాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ డిజైన్లను మార్చడం లాంటివి సానుకూల అంశాలుగా కనిపించేవి. చేనేత వస్త్రాల్లో ప్రధానమైనవిగా కాటన్, సిల్క్, ఉన్ని, ఖాదీ, పట్టు వస్త్రాలు వస్తాయి. నేతన్నకు చవకగా నూలు అందుబాటులో ఉంచడం, పరిశ్రమలు నెలకొల్పడానికి ఆర్థిక గొడుగులు పట్టడం, వస్త్ర ఉత్పత్తుల మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, ప్రభుత్వాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. నేతన్న హస్తకళా ఉత్పత్తుల్లో చీరలు, పంచెలు, కాటన్ దుస్తులు, బెడ్ షీట్లు, దుప్పట్లు, శాలువాలు, కండువాలు, కార్పెట్లు, డోర్ మ్యాట్స్, డ్రెస్ మెటీరియల్స్, అంగవస్త్రాలు లాంటివి అనేకం వస్తాయి. ఆత్మనిర్భర్ నినాదంలో భాగంగా "ఓకల్ ఫర్ లోకల్" ప్రచారాన్ని మన ప్రధాని చేపట్టడం హర్షదాయకం. ఒడిసా ఇక్కత్, ఆంధ్ర కళంకారి, గుజరాత్ బంధనీ, యూపీ బ్రికేడ్స్, తెలంగాణ పోచంపల్లి వస్త్రాలకు మంచి ఆదరణ కనిపిస్తున్నది. చేనేత నూలును ఖాదీ వస్త్రాలుగా, మిల్లులో ఒడికిన నూలును హాండ్లూమ్ ఫ్యాబ్రిక్‌గా ఉత్పత్తి చేయడం కనిపిస్తున్నది. మన మూలాలను వెతుక్కుంటూ, సదాచారాలను పాటిస్తూ, ఆరోగ్యకర చేనేత వస్త్రాలను ధరిస్తూ, నేతన్నకు బాసటగా నిలుస్తూ, అందాన్ని ఇనుమడింపజేస్తున్న నేతన్న వస్త్రాలను ధరిస్తూ , నేతన్న తయారు చేసిన త్రివర్ణ పతాకానికి వందనం చేస్తూ, చేనేత హస్తకళలను కాపాడుతున్న నేతన్నలకు వందనం చేద్దాం, వారి కుటుంబాలకు ఆనందాలను బహుకరిద్దాం.

# విశ్వజనీయ మహాత్ముడు రవీంద్రుడు



జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వ కవిగా ప్రపంచ వ్యాపిత గుర్తింపు పొందారు. భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి, రవీంద్ర నాథ్ ఠాగూర్ (మే 7, 1861 %–% ఆగస్టు 7, 1941) తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి. వంగదేశంలో 1861 మే 7వ తేదీన శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించిన రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ఇతరులకు భిన్నంగా, రవీంద్రుని బాల్యం గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి, ప్రకృతి సౌందర్యాన్ని చూచి ఆనందించే వారు. కథలంటే చెవి కోసు కొనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో, ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహల పడేవారు. రవీంద్రుడు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక, ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనే వారు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాను, షేక్స్పియర్ రచనలు ఇష్టపడి చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష అభిమానం పెంచుకొన్నారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని, ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవారు. ఇంగ్లండులో ఉండగానే "భగ్న హృదయం" అనే కావ్యాన్ని విశ్వకవి రచించారు. విర్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. ఆయన రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను "గీతాంజలి" పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశ నిస్పృహలు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో "నోబెల్ బహుమతి" లభించింది. "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది. నోబెల్ పొందిన తొలి భారతీయుడి గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించారు. ఆయన రచించిన సంధ్యాగీత కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రుని ప్రశంసించారు. రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హృదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతి నికేతన్"గా ప్రసిద్ధి గాంచిన "విశ్వభారతి విశ్వ విద్యాలయాన్ని" స్థాపించారు. అయిదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాతఃకాలంలో నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే, దేశాభ్యు దయమని భావించిన రవీంద్రుడు, "శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట"వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించిన విశ్వకవి,"తరువాత" అనే నాటకం రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన 'చిత్రాంగద నాటకం" ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకృతి… ప్రతీక" అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. రవీంద్రుడు "కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటర్పూజ" మొదలగు అనేక నాటకాలు రచించారు. మతాలు వేరైనా, పరస్పర స్నేహంతో కలసి మెలసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రుని కీర్తిని మరింత ఇనుమడింప జేసింది. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలు ఉన్నవారు. హిందీ మేళాలో దేశభక్తి గీతాలను పాడారు. పృథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించారు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్ ను నిర్బంధించి నపుడు, రవీంద్రుడు తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ వహించారు. జాతీయ నిధికి విరాళాలు. వసూలు చేశారు. రవీంద్రనాథ ఠాగూర్ 1896లో – జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన "వందేమాతరాన్ని ఆలపించారు". రవీంద్రుడు వ్రాసిన 'జనగణమణ 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం "జనగణమన"లో దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన'దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గేయంగా ప్రకటించారు.

# భారత హరిత విప్లవ పితామహుడు

భారత వ్యవసాయ రంగాన్ని శాశ్వతంగా మార్చిన మహా మానవుల్లో అగ్రగణ్యుడు డాక్టర్ పూరి వెంకట కృష్ణ స్వామి నాథన్. దేశానికి హరిత విప్లవాన్ని అందించిన శాస్త్రవేత్తగా, రైతుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మార్గదర్శిగా, పౌర హక్కుల పరిరక్షకుడిగా, ఆయన వ్యక్తిత్వం విశ్వ వ్యాప్తి సాధించింది. ఆయన శాస్త్రీయ విజ్ఞానం, దూరదృష్టి, రైతుల పట్ల గల అపారమైన ప్రేమ భారత దేశాన్ని ఆహార దిగుమతి దారుడిగా ఉండే స్థితి నుంచి ఆహార స్వావలంబి దేశంగా తీర్చిదిద్దింది. 1925 ఆగస్టు 7న తమిళనాడులోని తంజావూరు జిల్లాలోని కంబం గ్రామంలో జన్మించిన స్వామినాథన్ పూర్తి పేరు మంకొంబు సాంబశివన్ స్వామినాథన్. తండ్రి ఎం.కే. సాంబశివన్ ప్రఖ్యాత వైద్యుడు. ఆయన ఆశయాన్ని కొనసాగిస్తూ వైద్యవృత్తిలో ప్రవేశించాలన్న ఆలోచన కలిగిన స్వామినాథన్, 1943లో బెంగాల్‌లో సంభవించిన తీవ్ర కరువు దృశ్యాలను చూసి చలించిపోయి, వ్యవసాయ రంగాన్ని తన జీవిత ధ్యేయంగా ఎంచుకున్నారు. మద్రాస్ యూనివర్సిటీలో ప్రాకృత శాస్త్రంలో పట్టభద్రుడైన తరువాత, న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో వ్యవసాయ శాస్త్రంలో స్పెషలైజేషన్ చేశారు. అనంతరం క్యాంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయం, ఆక్స్‌ఫర్డ్‌లో విత్తన శాస్త్రంపై అధ్యయనం కొనసాగించి, నార్మన్ బోర్లాగ్ ప్రభావంతో మెక్సికన్ గోధుమ వంగడాలపై ప్రయోగాలు ప్రారంభించారు. భారతదేశం 1960వ దశకంలో తీవ్రమైన ఆహార కొరతతో బిక్కుబిక్కు మంటున్న వేళ, విదేశాల నుంచి గోధుమల దిగుమతులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటువంటి సమయంలో నార్మన్ బోర్లాగ్ అభివృద్ధి చేసిన పొట్టి గోధుమ జాతులను భారత భూముల కనుగుణంగా మార్చి, దేశ వ్యాప్తంగా అధిక దిగుబడి విత్తనాలను అభివృద్ధి చేసి, రైతులకు అందించడంలో స్వామినాథన్ కీలకపాత్ర పోషించారు. ఇందిరా గాంధీ ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించిన ఆయన సూచనలతో దేశవ్యాప్తంగా హరిత విప్లవం విస్తరించ గలిగింది. గోధుమలతో పాటు బియ్యం, మక్క, జొన్న వంటివి కూడ అధిక దిగుబడిగా పండించ గలగడం వల్ల దేశం ఆహార భద్రత పరంగా స్వయం సమృద్ధిని సాధించింది. వ్యవసాయ ఉత్పాదకత పెరిగినా, అది రైతుల జీవితాల్లో అనుకూల మార్పులు తీసుకు రావలసిన అవసరాన్ని గుర్తించిన స్వామినాథన్, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడంలో పాలకులకు మార్గనిర్దేశం చేశారు. 2004లో ఏర్పడిన రైతులపై జాతీయ సంఘానికి (%చీఞఱశీఱఖ్రీ జశీఎఎఱంంఱశీఅ శీఅ ఖీఱతీఎవతీం%) అధ్యక్షత వహించిన ఆయన సూచనల తోనే వెలువడిన నివేదికలు "స్వామినాథన్ కమిషన్" నివేదికలుగా ప్రసిద్ధిపొంది, నేటికీ రైతు ఉద్యమాలకు ఆధారంగా నిలిచాయి. ఆ నివేదికల్లో సూచించిన కనీస మద్దతు ధర (%మీ్రా%) విధానం, రైతుల ఆదాయ భద్రతకు అవసరమైన చట్టపరమైన హామీ, సాగు భూమి పరిమితులు, వ్యవసాయ రుణ భారం, నీటి వనరుల సమగ్ర విధానం వంటి అంశాలు విపరీత ప్రాధాన్యతను సంపాదించాయి. హరిత విప్లవ ఫలితంగా ఉత్పాదకత పెరగడం వలన రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరిగి, పర్యావరణానికి, భూమికి హాని కలుగుతున్నదీ ఆయన ముందుగానే గుర్తించారు. అందుకే 1990లో "సతత హరిత విప్లవం" అనే భావనను ప్రతిపాదించారు. ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు నేల ఆరోగ్యాన్ని, నీటి వినియోగ సమర్థతను మెరుగు పరచే విధానాలపై దృష్టి కేంద్రీకరించింది. ఈ సిద్ధాంతంతో వ్యవసాయాన్ని దీర్ఘకాలికంగా సుస్థిరంగా కొనసాగించ వచ్చున్న భావనను ప్రచారంలోకి తెచ్చారు. మద్రాసులో స్థాపించిన ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ గ్రామీణ శాస్త్రీయ పరిజ్ఞాన వికేంద్రీకరణకు, జీవవైవిధ్య పరిరక్షణకు, మహిళల అర్థిక శక్తి వృద్ధికి, పేదల జీవితాలలో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఎంతో కృషి చేసింది. ఇదే సమయంలో అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలకు ఆయన సేవలందించారు. స్వామినాథన్ జీవితంలో అనేక గౌరవాలు వరుసగా వచ్చాయి. పద్మశ్రీ (1967), రామన్ మెగసెసే అవార్డు (1971), పద్మభూషణ్ (1972), పద్మవిభూషణ్ (1989), ప్రపంచ ఆహార బహుమతి ఔశీతీశ్రీస ఖీశీశీస ౹ాతీఱఓవ తొలి విజేతగా (1987), ఇందిరా గాంధీ శాంతి బహుమతి (1999), ఫోరిన్ అసోసియేట్ ఆఫ్ యుఎస్ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వంటి పురస్కారాలు ఆయన సేవలకు గుర్తింపుగా లభించాయి. చివరికి 2024లో భారత ప్రభుత్వం ఆయనకు మరణానంతరంగా అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న"ను ప్రకటించింది. ఇది దేశ వ్యవసాయానికి చేసిన అపూర్వ సేవలకు భారత జనత ఇచ్చిన మహోన్నత కృతజ్ఞత. 2023 సెప్టెంబరు 28న 98 సంవత్సరాల వయస్సులో స్వామినాథన్ మద్రాసులో తుదిశ్వాస విడిచారు. భారత వ్యవసాయ రంగానికి గానే కాక, రైతు జీవితానికి, సమాజానికి, భవిష్యత్ ఆహార భద్రతకు ఆయన చూపిన మార్గం చిరస్మరణీయంగా నిలుస్తుంది. ఆయన నమ్మకం – "వ్యవసాయం అనేది కేవలం ఆహార ఉత్పత్తికి మాత్రమే కాదు, అది జీవన విధానానికి మూలాధారం" అనే సిద్ధాంతం నేటి సమస్యల సమాధానాల్లో వెలుగు చూపిస్తోంది. పూరి వెంకట కృష్ణ స్వామినాథన్ గారు ఒక శతాబ్దపు శాస్త్రవేత్త మాత్రమే కాక, సార్వభౌమ రైతు హక్కుల చైతన్య దాతగా భారత చరిత్రలో అక్షరాల చిరస్థాయిగా నిలిచిపోతారు.

## భారీగా పెరుగుతున్న బంగారం ధరలు

బంగారం ధరలు ఆల్ టైం రికార్డు స్థాయిని తాకిన నేపథ్యంలో బంగారు ఆభరణాల ధరలు కూడా భారీగా పెరిగిపోయాయి. ప్రస్తుతం పెరిగిన ధరలను చూస్తే.. 10 గ్రాముల గోల్డ్ చైన్ కొనుగోలు చేయాలంటే కనీసం లక్ష రూపాయల. బంగారం, వెండి ధరల్లో ప్రతి రోజు హెచ్చుతగ్గులకు లోవుతుంటుంది. ఒక రోజు స్వల్పంగా తగ్గితే మరో రోజు అంతకు రెండు, మూడింతలు పెరుగుతుంది. గతంలో 90 వేల రూపాయల వరకు ఉన్న బంగారం ధరలు.. ఇప్పుడు ఏకంగా లక్ష రూపాయలు దాటేసింది. తగ్గినట్లే తగ్గి భారీగా ఎగబాకుతోంది. తాజాగా ఆగస్టు 6వ తేదీన తులం బంగారం ధర భారీగా పెరిగింది. మంగళవారంతో పోల్చుకుంటే తులం బంగారంపై 900 రూపాయల వరకు పెరిగింది. గత రెండు రోజుల కిందటి ధరను చూస్తే తులంపై ఏకంగా 1500 రూపాయల వరకు పెరిగింది. ఇలా రెండు, మూడు రోజుల దరలను పరిశీలిస్తే తులంపై దాదాపు 3 వేల రూపాయలకుపైగానే పెరిగింది. ఇలా రోజురోజుకు పెరుగుతూపోతే సామాన్యులకు భారంగా మారనుంది. తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,710 ఉంది. అదే 18 గ్రాముల ధర 76,680 వద్ద కొనసాగుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,0,2380 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,860 ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది.

# ఎట్టకేలకు తగిలిన సిగ్నల్

## ఎంపి గురుమూర్తి కృషితో బిఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు మార్గం సుగమం

**ఆగస్ట్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి పార్లమెంటు పరిధిలోని గూడూరు నియోజకవర్గం పూడిరాయదొరువు, సూళ్ళూరుపేట నియోజకవర్గం ఇరకం దీవిలో ఎట్టకేలకు బిఎస్ఎన్ఎల్ 4జి టవర్ల ఏర్పాటుకు అడ్డంకులు తొలగాయి. తీర ప్రాంత గ్రామాలైన పూడిరాయదొరువు, ఇరకం దీవిలో సెల్ ఫోన్ సిగ్నల్ సరిగా లేక తుఫాను వంటి అత్యవసర సమయాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలని అక్కడ పర్యటించిన సమయంలో స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఎంపీ గురుమూర్తి బిఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల గ్రామాల్లో 4జి టవర్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, పూడిరాయదొరువు, ఇరకం దీవి గ్రామాలను కూడా ఆ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేయాలని కోరడం జరిగింది. టవర్ల ఏర్పాటుకు బిఎస్ఎన్ఎల్ అంగీకారం తెలిపినా ఈ రెండు ప్రాంతాలు ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో ఉండటంతో, అటవీ శాఖ అనుమతులు అవసరమయ్యాయి. ఇది టవర్ల ఏర్పాటుకు ప్రధాన అడ్డంకిగా మారింది. తదుపరి తిరుపతి ఎంపి కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో అటవీ శాఖ అనుమతులు, పూడిరాయదొరువు టవర్ కోసం విద్యుత్ కనెక్షన్ ఏర్పాటులో సమస్యలని బిఎస్ఎన్ఎల్ అధికారులు ఎంపీకి వివరించారు. స్పందించిన ఎంపి గురుమూర్తి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు సదరు శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. అటవీ శాఖ అనుమతుల కోసం కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మంత్రి భూపేంద్ర సింగ్ కి లేఖ రాశారు. కాగా శాఖా పరమైన అనుమతులు మంజూరు చేస్తూ అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపి గురుమూర్తి తెలిపారు. టవర్ల నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో త్వరలోనే ఈ గ్రామాలకు నాణ్యమైన మొబైల్ నెట్వర్క్ సేవలు అందుబాటులోకి రానున్నాయని హర్షం వ్యక్తం చేశారు.



# ఘనంగా ముత్తు మారియమ్మ దేవస్థాన ముఖద్వారం ప్రారంభం....

**ఆగస్ట్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతిలో స్థానికంగా ఉన్న శివ జ్యోతి నగర్ లో వెలసి ఉన్న మహిమాన్వితమైన ముత్తు మారియమ్మ దేవస్థాన ముఖద్వారాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ ముఖ్య అతిథి టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ అధ్యక్షులు కిషోర్ కుమార్ చేతుల మీదుగా ముఖద్వారానికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తు మారియమ్మ ఆశీస్సులతోనే ఈ కార్యక్రమాన్ని దిగ్విజంగా నిర్వహించగలిగామని హర్షం వ్యక్తం చేశారు. ముఖ ద్వార నిర్మాణానికి చేయూతను అందించిన దాతలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే కాలంలో ముత్తు మారియమ్మ దేవస్థానాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని స్పష్టం చేశారు.అలాగే ముఖ ద్వార నిర్మాణానికి ప్రముఖ దాత గా వ్యవహరించిన ఎడిఫై స్కూల్ అధినేత ప్రణీత్ పెనుమాడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శివ, శివ జ్యోతి నగర్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు





# కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణమ్మ పుట్టినరోజు వేడుకలు

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి, కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాకలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు స్వగృహంలో ఆయన సతీమణి మణమ్మ పుట్టినరోజు వేడుకలు ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు భూపాలపట్నం ప్రసాద్ మరియు కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ కట్ చేసి మణమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిర్లంపూడి మండల నాయకులు మాట్లాడుతూ ఇంటికి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి భోజనం చేసి వెళ్ళండి అంటూ సంబోధించే అన్నపూర్ణేశ్వరి మణమ్మ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ శివకేశవులు ఆశీస్సులు ఆ దంపతులపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అనుకూల శ్రీకాంత్,నీలం శ్రీను,కుర్ల చినబాబు, తూము కుమార్,కాళ్ల వెంకటేష్, బొదిరెడ్ల సుబ్బారావు, గండే కాశీ విశ్వనాథ్ శృంగరాయునిపాలెం సర్పంచ్ పట్టు చంటిబాబు, ఉప సర్పంచ్ బొజ్జపు శ్రీనివాస్ ఎంపీటీసీ గరగ గోవింద్,గోడే బాల,డాక్టర్ సత్యానందం బొజ్జపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని కోరుతూ మోటార్ సైకిల్ ర్యాలీ చేస్తున్న సిపిఎం నాయకులు.






**స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు ఆందోళన తప్పదు.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్.**

**పోడూరు, ఆగస్టు 6,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** విద్యుత్ స్మార్ట్ మీటర్లు వేసే ప్రక్రియను వెంటనే ఉపసంహరించు కోవాలని, కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన స్మార్ట్ మీటర్లను ప్రస్తుతం బిగిస్తూ ప్రజలపై తీవ్ర భారాల మోపుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. విద్యుత్ ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని, సెఖి ఒప్పందం రద్దు చేయాలని కోరుతూ విద్యుత్ వాడక సమయాన్ని బట్టి యూనిట్ రేట్లు నిర్ణయించే విధానం రద్దు చేయాలని, ప్రజలపై విద్యుత్ బారాల ఆపాలని కోరుతూ పోడూరు మండలం పోడూరు సిపిఎం కార్యాలయం నుంచి మినుమంచిలిపాడు మీదుగా పండిత విల్లూరు, పంది గుంట, జగన్నాథపురం, కవిటం, పి పోలవరం, కొమ్ముచిక్కాల, వేడంగి పాలెం, జిన్నూరు పాలెం జిన్నూరు వరకు బుధవారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయానికి సిపిఎం పార్టీ నాయకులు కొప్పిరి నరసింహమూర్తి ఇంటి వద్ద భోజనం చేశారు. అనంతరం అరగంట సేపు విశ్రాంతి తీసుకుని అనంతరం తిరిగి మోటార్ సైకిల్ ర్యాలీ జిన్నూరు నుంచి బాపయ్య చెరువు మీదుగా, మట్టపర్రు ,పెనుమదం, గుమ్ములూరు మీదుగా పోడూరు గ్రామంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న అన్ని సెంటర్లో స్మార్ట్ మీటర్లు వల్ల వచ్చే అనర్థాలు పై నేతలు ప్రసంగించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు రద్దు చేసే వరకు ప్రజలతో ఆందోళన కార్యక్రమాలుచేపడతామని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై భారాలు వేయడం సరికాదన్నారు. ప్రజలప్రజలకు గుదిబండలా మారనున్న స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ చాప కింద నీరుల విస్తరిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి సమాజంలో నిరంతరం పోరాడుతున్న సిపిఎం స్మార్ట్ మీటర్లు ప్రక్రియను రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు, ఆచంట సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, నేతలు పిల్లి ప్రసాద్, బొంతు శ్రీను, బురాబత్తుల వెంకట్రావు, నరసింహమూర్తి, అధికారి గంగా చలం, మూడే మోజెస్, బత్తుల విజయకుమార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో టిడిపి నేతలు జోరు



**సిద్ధవటం ఆగస్టు 6( ప్రజా జ్యోతి న్యూస్)** ఒంటిమిట్ట జడ్పీటీసీ అభ్యర్థి ముత్తు కృష్ణారెడ్డి కి ఓట్లు వేసి గెలిపించాలని రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి బుధవారం ఇంటింటా ప్రచారం చేపట్టా రూ కుటుంబ ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు చెబుతూ టీడీపీ అభ్యర్థి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలిని కోరుతున్నారు . ఈ కార్యక్రమం లో రాజంపేట అబ్సర్వర్ చిట్టిబాబు, రాజశేఖర్, మల్లు వెంకటసుబ్బారెడ్డి, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి రాంప్రసాద్, జంగాలపల్లి సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు, జ్యోతి సుబ్బారెడ్డి, మణి, నాగార్జున, రెడ్డినారాయణ, శంకర్, టీడీపీ నాయకులు కార్యకర్తులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకి అమృతం అది అందించిన తల్లి జన్మ ధన్యం



**ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం**

**తల్లిపాల విశిష్టత మరియు పిల్లల పోషణ అవగాహన**

**చందర్లపాడు, ఆగస్ట్ 6 (ప్రజాజ్యోతి)** తల్లిపాలు శిశువుకి అమృతం అది అందించిన తల్లి జన్మ ధన్యం అని సిడిపిఓ లక్ష్మి భార్గవి పేర్కొన్నారు. మండల కేంద్రమైన చందర్లపాడు గ్రామంలో కమిటీ హాల్ నందు బుధవారం సిడిపిఓ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల యొక్క విశిష్టతను తెలుపుతూ, తల్లిపాలు తాగటం వల్ల పిల్లలకు కలుగు ఉపయోగాలను మరియు తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి కలుగు ఉపయోగాలను గురించి ఎంతో వివరణాత్మకంగా తెలియజేస్తూ, తల్లి యొక్క ప్రాముఖ్యత మరియు ప్రయోజనాలు, తల్లిపాలు ఇవ్వకపోతే ఎదురయ్యే సమస్యలు మరియు పుట్టిన గంటలోపే తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డ యొక్క మానసిక వికాసం తల్లిపాలు తెస్తుంది. మరెన్నో ప్రయోజనాల గురించి ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మిభార్గవి,డాక్టర్ సుమత రూత్ విజయ వాహిని ట్రస్ట్ నుండి భాగ్యలక్ష్మి సూపర్వైజర్లు శ్రీదేవి, శ్రీలత, ఇస్రత్, అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామస్వామి సన్నిధిలో భక్తి గీతాలు ఆలపిస్తూ భజన కార్యక్రమాలు



**సిద్ధవటం ఆగస్టు 6( ప్రజా జ్యోతి న్యూస్ )** ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయంలో బుధవారం కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబశివ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలువాయి మండలం కు చెందిన తాళాల భజన కళాబృందం గురువు నరసింహులు లక్ష్మమ్మ, ఆదిలక్ష్మమ్మ, ఆదయ్య స్వామి మరి కొంతమంది కళాబృందం కోదండ రామస్వామి కీర్తనలు ఆలపిస్తూ సంగీత వైద్యాలతో తాళాల భజన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా భజన కళాబృందం జిల్లా అధ్యక్షుడు సాంబశివ మాట్లాడుతూ మరుగున పడిన కలలకు జీవం పోస్తున్నామన్నారు టీటీడీ దేవస్థానం వారు కలలను ప్రోత్సహించక పోయినప్పటికీ ఎలాంటి మౌలిక వసతులను కల్పించకున్నా భక్తి భావం దైవచింతనతో తమ కలలను ప్రదర్శిస్తున్నామని వారు పేర్కొన్నారు ప్రతి ఏటా జరిగే బ్రహ్మోత్సవాలకు కూడా హాజరై ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా కలలకు ప్రాణం పోస్తున్నామని పల్లెటూరు నుండి పట్టణాల వరకు తమ కలలను ప్రదర్శిస్తూ కలలను భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి కళాకారులకు ప్రత్యేక గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు

## ఘనంగా ఆరంభమైన గోవింద భగవత్పాదాచార్యుల వాక్యార్థసభ.



**ఆగస్ట్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గోవింద భగవత్పాదాచార్యుల వాక్యార్థసభ ఘనంగా ప్రారంభమైంది. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ కులపతులైన జి.ఎస్ఆర్. కృష్ణమూర్తి గారి ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ కార్యక్రమాన్ని సారస్వత అతిథులు సాధుశ్రీ భద్రేశదాస స్వామి దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా దినేష్ పా. రసాల్, మార్గదర్శకులుగా అద్వైత విభాగ అధ్యక్షులు కె. గణపతి భట్ గారు విచ్చేశారు. అద్వైత వేదాంత విభాగ అధ్యాపకులైన కె. సతీశ ఆచార్య, నాగరాజ భట్, మనోజ్ షిండే అంగద్, శ్రీహరి శివరాం ధాయ్గుడే పాల్గొన్నారు. అదే తరహాలో ఇతర స్వామీజీలు, కంచి పరమాచార్య గురుకుల విద్యార్థులు, విశ్వవిద్యాలయం అద్వైత వేదాంత విభాగ విద్యార్థులు, ఇతర విభాగ అధ్యాపకులు, విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సారస్వత అతిథులు భద్రేశదాస స్వామి విద్యార్థులనుదేశిస్తూ ఈ యొక్క వాక్యార్థ సభలో అందరూ అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని కోరారు.

## శ్రీ వారి సేవలో జబర్దస్త్ నటి



**ఆగస్ట్ 6 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని జబర్దస్త్ ప్రముఖ నటి సత్య శ్రీ నైవేద్య విరామ సమయంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సత్య శ్రీ మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కాగా ఆలయం వెలుపల సత్య శ్రీ తో ఫోటోలు దిగడానికి అభిమానులు ఆసక్తి చూపారు

## స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఆర్డీవోకు వినతి



**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):**విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి.రామాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం ఆర్డిఓ శ్రీనివాస్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఆదాని స్మార్ట్ మీటర్లతో ప్రజలను శాశ్వత దోపిడీకి పాల్పడుతున్నారని విద్యుత్ బారాలపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు.రైతులకు, ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉన్న స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు ఎం.జక్కన్న,జి. సంజప్ప,చాంద్ బి,కళావతి, మస్తానమ్మ, సరోజమ్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఎడ్యుకేషన్ విభాగంలో నూతన క్లాస్ రూమ్స్ పారంభించిన వి.సి ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి

**ఆగస్ట్ 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విద్యావిభాగంలో ఈ రోజు విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తిచే రెండు అత్యాధునిక తరగతి గదులను ప్రారంభించడం జరిగినది. ఈ వేడుకకు వైస్-ఛాన్సలర్ , రిజిస్ట్రార్ శ్రీ.కె. నారాయణరావు, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్. లతా, విభాగాధ్యక్షురాలు ప్రొ.కె.కాదాంబిని, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ మరియు విభాగాధ్యాపక సభ్యులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుక తర్వాత, నూతనంగా విభాగంలో ప్రవేశించిన ఐ.టెప్, బి.ఇడి, ఎమ్.ఇడి మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతకార్యక్రమం నిర్వహించడం జరిగినది. విభాగం ద్వారా



దీక్షారంభ కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థుల విద్యా ప్రయాణానికి ఒక మార్గాన్ని ఏర్పాటు చేస్తూ స్పూర్తిదాయకమైన స్వాగతమే ఈ దీక్షారంభ కార్యక్రమమని



వి.సి వివరించారు. ఈ సందర్భంగా అందరికీ ప్రత్యేక శుభాశీస్సులు ఇవ్వడం జరిగించి.

# పిడిఎన్ఎ యాంటీ కరప్షన్ ఆర్గనైజేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మౌలా ఎన్నిక.

పిడిఎన్ఏ ద్వారా అవినీతిని నిర్మూలిస్తాం మౌలా

**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):**పిడిఎన్ఏ యాంటీ కరప్షన్ ఆర్గనైజేషన్ ద్వారా ప్రజల్లో తమ హక్కులకై అవగాహన పెంపొందించడం తోపాటు,సమాజంలో అవినీతి నిర్మూలనకు కృషి చేస్తామని మౌలా తెలిపారు.మంగళ వారం గుంతకల్లు పట్టణం లోని హజ్రత్ టిప్పుసుల్తాన్ ఇత్తహదుల్ ముస్లిమిన్ కమిటీ కార్యాలయంలో (పిడిఎన్ఏ) యాంటీ కరప్షన్ ఆర్గనైజేషన్ (ఆర్) నేషనల్ ఉమెన్స్ వింగ్స్ ప్రెసిడెంట్ రజియా అధ్యక్షతన పిడిఎన్ఏ యాంటీ కరప్షన్ ఆర్గనైజేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుంతకల్లు కు చెందిన టిప్పు సుల్తాన్ ఇత్తహుదుల్ ముస్లిం కమిటీ జిల్లా అధ్యక్షుడు అయినటువంటి మౌలా ని ఎన్నిక చేస్తున్నట్లు రజియా ప్రకటించారు.ఈ సందర్భంగా మౌలా మాట్లాడు తూ తాను ప్రజలకు చేసిన సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో పిడిఎన్ఏ యాంటీ కరప్షన్ ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేసినటువంటి పి డి ఎన్ ఎ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ రజియా కి వారి మిత్రబృందానికి మరియు నా వెన్నంట ఉండి నాకు సపోర్ట్ చేస్తున్న నా సహోదరులకు మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మౌలా తెలిపారు.ఈ సందర్భంగా మౌలా మాట్లాడుతూ తమకు ఇచ్చిన టువంటి బాధ్యతను ప్రజల కోసం కృషి చేస్తానని, పిడిఎన్ఏ యాంటి కరప్షన్ ఆర్గనైజేషన్ అనే సంస్థ ఒక అవినీతి నిర్మూలన బృందంగా భారత దేశవ్యాప్తంగా మంచి చదువు లు ఉన్న అధికారుల మద్దతు తో



మరియు శక్తివంతమైన చట్టపరమైన బృందంతో పనిచేస్తోంది.ఇది ఒక స్వతంత్రంగా పని చేసే ప్రభుత్వ సంస్థ (ఎన్‌జిఒ)గా, మన దేశ సేవలలో ప్రాముఖ్య మైన పాత్ర పోషిస్తూ,మన సమాజాన్ని నేరాల నుండి ముక్తం చేసి సురక్షితంగా మార్చే లక్ష్యంతో పనిచేస్తోంది. మేము అవినీతి మరియు నేరాలకు సంబంధించి అత్యవసర చర్యలు తీసుకుని విచారణలు జరిపి, ప్రభుత్వ విభాగాల్లో అవినీతి నివారణ లో శక్తివంతమైన పాత్రను పోషిస్తుందని,ప్రస్తుత పరిస్థితుల్లో, పిడిఎన్ఏ యాంటి కరప్షన్ ఆర్గనైజేషన్ ప్రభుత్వ శాఖలలో ఉన్న అసంగతాలను బయటపెడు తూ, ప్రజల్లో తమ హక్కులపై అవగాహన పెంపొందించడం లో తమదైన ముద్ర వేసుకుంటోంది.ప్రాంతీయ, జాతీయ మరియు అంతర్జాతీ య న్యాయ అమలు సంస్థల తో కలిసి,నేర ముఠాలు, సంఘటిత నేరగాళ్లు, స్మగ్లింగ్ వంటి చట్ట విరుద్ధ కార్యకలాపా లను అణిచివేయడానికి మేము కృషి చేస్తామని, సమాజాన్ని నేరాల



నుండి రక్షించడం మా ప్రధాన లక్ష్యం తెలిపారు.అనంతరం గుంతకల్లు టిప్పు సుల్తాన్ ఇతహదుల్ ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షులు దాదా ఖలంధర్,గౌరవ అధ్యక్షులు మసూద్, వైస్ ప్రెసిడెంట్ వలి, సెక్రెటరీ ఇమ్రాన్, ట్రెజరీ పటాన్,జాయింట్ సెక్రెటరీ ఎండిబాబా,సిలార్ షేక్షావలి, మైత్రి భాష,కమిటీ సభ్యులు, మరియు రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రెహమాన్,ప్రెసిడెంట్ గులాం మొహమ్మద్,లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రంజాన్, జమాతే కుద్దామిన్ ముస్లిమీన్ కమిటీ, ఫౌండర్ మహమ్మద్ రఫీ, నౌషద్, వైఎస్ఆర్సిపి మైనార్టీ పట్టణ అధ్యక్షులు రెహమాన్, మండల వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ హాఫీజ్ సాబ్,వాటర్ అబ్దుల్,బిర్యానీ షేక్షావలి,పంపు భాష, అయూబ్,పరోటా షేక్షా, షబ్బీర్,టూవీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి,గుత్తి అన్వర్ భాష, మౌలాని శాలువాలతో కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఇసుక అక్రమ రవాణాను ఆపాలి.

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

**హిరమండలం ఆగస్టు 06 ప్రజా జ్యోతి న్యూస్..** అనుమతులు ఒకచోట,తవ్వకాలు వేరొక చోట,ఆందోళన చెందుతున్న రైతన్నలు. హిరమండలం. మండలంలోని నీలదేవిపురం సమీపంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను ఆపాలని పాతపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ సీపీ క్రమశిక్షణ సంఘ సభ్యులు రెడ్డి శాంతి అన్నారు. బుధవారం ఆమె రైతులు వైఎస్ఆర్సిపి కార్యకర్తల, పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి వంశధార నదిలో ఇసుక త్రవ్వకాలు జరుపుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఇసుక ర్యాంపుకు సరైన అనుమతులు లేవని, ఏ ఒక్క అధికారి కూడా దీనిపై సరైన సమాధానం చెప్పలేకపోతున్నారని, కనీసం జిల్లా కలెక్టర్ కైనా ఇక్కడ ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు చెప్పినప్పటికీ ఎలాంటి సమాధానము రాలేదని ఆమె అన్నారు. భాగిరథిపురం గ్రామ రెవెన్యూ పరిధిలో ఇసుక త్రవ్వకాలకు పత్రాలు ఉన్నట్లు స్థానిక రెవెన్యూ అధికారులు, ఇసుక పెరుగుతున్న సిబ్బంది చెబుతున్నారని, ఈ ప్రాంతమంతా మహాలక్ష్మి పురం రెవిన్యూ పరిధిలో ఇసకను అక్రమ రవాణా చేస్తున్నారని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకొని వెళ్లారు. వంశధార గొట్టా బ్యారేజ్ కి సమీపంలోనే ఈ ఇసుక



తవ్వకాలకు పెద్ద పెద్ద లారీలకు టిప్పర్లకు రోజుకు వందలాది వాహనాలలో ఇసుక ఒరిస్సా, వైజాగ్ వంటి ప్రాంతానికి తరలిస్తున్నారని, మునుపెన్నడు ఏ ప్రభుత్వము ఏ ఎమ్మెల్యే కూడా గొట్టా బ్యారేజ్ కు దిగువ ప్రాంతంలో ఇసుక త్రవ్వకాలకు అనుమతి తెచ్చుకోలేదని కానీ ప్రస్తుత శాసనసభ్యులు మామిడి గోవిందరావు సహకారంతో కూటమి నాయకులు ఇలా ఇసుక అక్రమ రవాణాకు బరి తెగించడం ఎంతవరకు సమంజసమన్నారు. స్థానిక శాసనసభ్యులకు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్ష లేదని కొందరితో చేతులు కలిపి అక్రమార్జనే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ ఇసుక ర్యాంపు వలన సమీపంలో ఉండే పొలాలు పిల్ల కాలులు, వరద గట్లు నాశనం అయిపోయావని, సమీప గ్రామాల ప్రజలు దీనిపై అడుగుతుంటే వారిపై కేసులు



నమోదు చేస్తామని, బెదిరించడం చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ ఇసుక ర్యాంపు ను ఆపి అక్రమ రవాణాను అరికట్టకపోతే కేంద్ర పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈమెతో పాటు పాతపట్నం మండలం ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ మద్దు తాతయ్య మాస్టారు, హిరమండలం మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి లోలుగు లక్ష్మణరావు , వైస్ ఎంపీపీ వంగపల్లి చిన్నారావు, సర్పంచ్ లు చిరంజీవి, జ్యోతి, ధనుంజయ, ఎంపీటీసీ ప్రసాదరావు, సింహ పాపయ్య సింహాచలం నాగేశ్వరరావు మీసాల రామారావు మీసాల భాస్కరరావు ఆనందరావు బాలరాజు తిరుపతిరావు పలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఉన్నారు.

# సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శిగా పి. మురళి ఏకగ్రీవంగా ఎన్నిక

**ఆగస్ట్ 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలు సూళ్లూరుపేటలో ఆగస్ట్ 3, 4 తేదీలలో జరిగాయి. ఈ మహాసభల్లో తిరుపతి జిల్లా సీపీఐ కార్యదర్శిగా పి. మురళి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనను రేణిగుంట మండల నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సత్కరించారు. ఈ విషయాన్ని రేణిగుంట మండల కార్యదర్శి వై.ఎస్. మనీ తెలియజేశారు. గత మూడు సంవత్సరాలలో పార్టీని గ్రామ స్థాయి వరకు విస్తరింపజేయడంలో, ప్రజల సమస్యలపై పోరాడటంలో పి. మురళి చేసిన కృషికి గుర్తింపుగా ఆయన తిరిగి ఎన్నికయ్యారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పి. మురళి మాట్లాడుతూ, గతంలో చేసిన కృషికి మహాసభలు ప్రశంసించాయని తెలిపారు. రాబోయే కాలంలో మహాసభల్లో ఆమోదించిన 17 తీర్మానాల అమలు కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని కల్పించిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ ఈ కార్యక్రమంలో భాగంగా, సీపీఐ నాయకులు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 11న ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సీపీఐ జిల్లా



కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పిన కూటమి నాయకులు ఇప్పుడు మౌనం వహిస్తున్నారని విమర్శించారు. అదాని సంస్థకు స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు అప్పగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 11వ తేదీన ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, రేణిగుంట మండల నాయకులు కార్తీక్, సెల్వ సుబ్బరాజు, చంద్రకళ, అమ్ములు, భాను, రమణ, గంగా, మనీ, అమ్ములు, మున్ని, గంగాధరం, వేలంగని, రతనమ్మ, వెంకటమ్మ, శివగామి, రాణమ్మ, మునెమ్మ, రాజేశ్వరి, రాములమ్మ, గంగా తదితరులు పాల్గొన్నారు.

## పి - 4 ప్రోగ్రాం ద్వారా అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం మెప్మా సిబ్బంది కృషిచేయాలి

మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పురపాలక కార్యాలయం నందు మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమీషనర్ నరసింహరెడ్డి. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పెరటి తోటలు, మిద్దె తోటలు పెంచేలా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలని మెప్మ సిబ్బందికి సూచించారు. పెరటి తోటలు, మిద్దె తోటలు వలన ఉపయోగాలు అనేకం ఉన్నాయన్నారు ఇవి కేవలం కూరగాయలు, పండ్లు, పువ్వులు పెంచడానికి మాత్రమే కాకుండా, మానసిక, శారీరక ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ఎంతో ఉపయోగపడతాయన్నారు. పెరటి తోటలో పండించిన కూరగాయలు, పండ్లు తాజావిగా, సేంద్రీయంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఇంట్లో పెంచుకున్న కూరగాయలు పండ్లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు కాబట్టి డబ్బు ఆదా అవుతుందన్నారు పెరటి తోటలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని ఇవి గాలిని శుద్ధి చేస్తాయన్నారు.

## నకిలీ మద్యం కేసులో ముగిసిన ముద్దాయిల పోలీస్ కస్టడీ



**పాలకొల్లు ఆగస్టు 6 ప్రజాజ్యోతి ప్రతినిధి :** డైరెక్టర్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ,మంగళగిరి, పశ్చిమ గోదావరి జిల్లా డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ వార్ల ఆదేశాలు ప్రకారం.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన ముద్దాయిలైన హైదరాబాద్ కి చెందిన జి మల్లికార్జున రావు(యం డి.కృష్ణా ఫార్మా), చరణ్ జిత్ సింగ్ సేథీ ( ఎండీ )నవ్య ఇన్ఫ్రా ఎనర్జీ సొల్యూషన్స్), రుత్తల శ్రీనివాస్ ( ఎండీ )రాజా ఇన్ ఫ్రా అండ్ ఎనర్జి సొల్యూషన్స్) లను పోలీస్ కస్టడీ కి తీసుకుని వారి వద్దనుండి ముఖ్యమైన సమాచారమును, నగదు బదిలీలను సేకరించి తదుపరి జ్యుడీషియల్ కస్టడీ కి అప్పగించడం జరిగిందని రోహిబిషన్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియజేశారు.ఈ కస్టడీ విచారణలో అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ,కె వి ఎన్ ప్రభు కుమార్,ఇంచార్జి అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం శ్రీనివాస్ రావు,పాల్గొన్నారని,త్వరలోనే ఈ కేసు విచారణ పూర్తి చేసి చార్జీషీట్ దాఖలు చేస్తామని పాలకొల్లు ప్రొహిబిష న్ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు,అలాగే ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయించిన ,బెల్ట్ షాపులు నిర్వహించిన, అక్రమ మద్యం తయారీ, నాటు సారా కాసిన అటువంటి వారిని పకడ్బందీగా పట్టుకుని చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని ప్రోహిబిషన్,ఎక్సైజ్ సీఐ మద్దల శ్రీనివాస్ తెలియజేశారు.

## కాన్వకేషన్ వెంటనే నిర్వహించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి




**బద్వేల్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి న్యూస్)** యోగివేమన యూనివర్సిటీ కళాశాలల పరిధిలో ఉన్నటువంటి విద్యార్థులకు కన్వకేషన్ నిర్వహించాలని బుధవారం కడప ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప యోగి వేమన యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల లో చదివినటువంటి విద్యార్థులు రెండు సంవత్సరాలుగా కాన్వకేషన్ నిర్వహించగా నిరీక్షిస్తున్నారు. అందులో ప్రధానంగా విద్యార్థులకి కాన్వకేషన్ విద్యార్థులకు ఎంతో ముఖ్యమైనదని అదేవిధంగా ఉత్తీర్ణత గుర్తింపు పట్టా విద్యార్థులకు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు కీలకంగా వర్తింపజేస్తుందని నోటిఫికేషన్ వచ్చి చాలా రోజులవుతున్న అందులో 13 వేల మంది విద్యార్థులు ఒరిజినల్ డిగ్రీ పట్టా కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం కూడా జరిగింది. అయినా కూడా కాన్వకేషన్ నిర్వహించకపోవడంతో విద్యార్థులు సతమతమవుతూ పట్టా కోసం ఎదురు చూస్తున్నారన్నారు కావున వెంటనే కాన్వకేషన్ నిర్వహించి విద్యార్థులకు మేలు చేసే విధంగా చేయాలని యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## వినతిపత్రానికి స్పందన రైతులకు న్యాయం



**బాపట్ల ఆగస్టు 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం పుండ్ల గ్రామంలో ప్రభుత్వ భూములను సాగు చేసుకునేందుకు గతంలో 9 మంది రైతులకు అప్పగించిన సంగతి తెలిసిందే. అప్పటి నుండి ఆయా భూముల్లో రైతులు పంటలు సాగుచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల ఈ భూముల వద్ద హద్దులు స్పష్టంగా లేని కారణంగా రైతులకు సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో రైతులు తమ సమస్యను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రస్తావించి, బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళికి వినతిపత్రం అందజేశారు. వారి వినతిపై కలెక్టర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బాపట్ల తహసిల్దార్ షలీమా, సర్వే అధికారి లక్ష్మీనారాయణ బృందంతో కలిసి పుండ్ల గ్రామానికి చేరుకొని స్థల పరిశీలన చేపట్టారు. వారు భూముల అసలైన హద్దులను గుర్తించి, రాళ్లు వేసి స్పష్టంగా చూపించారు. ఈ ప్రక్రియతో రైతులకు ఉన్న సందేహాలు తొలగిపోయాయి. ఇకపై ఎలాంటి వివాదాలు లేకుండా సాగు పనులు కొనసాగించడానికి మార్గం సుగమమైంది.అధికారుల ఈ వేగవంతమైన చర్యలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ షలీమా మాట్లాడుతూ,మండలంలోని ప్రజలు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నా సంబంధిత శాఖల అధికారులకు తెలియజేస్తే. సమస్యలను త్వరితగతిన మా బాధ్యతగా పరిష్కరిస్తామని తెలిపారు.

# కోదూరు గ్రామంలో మహిళా భద్రతపై శక్తి యాప్ అవగాహన కార్యక్రమం..

**పాతపట్నం ఆగస్టు 6 ప్రజా జ్యోతి న్యూస్..** మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతోఉపయోగకరమని పాతపట్నం మండలం కోదురు గ్రామంలో ఎస్సై ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో శక్తి ఉమెన్ ఎస్సై అనిత తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, పౌరులకు యాప్ వినియోగ విధానం, అత్యవసర సమయంలో అందే పోలీస్ రక్షణ వంటి అంశాలపై సమాచారం అందించారు. అనుకోని ప్రమాదాల్లో మహిళలకు వెంటనే రక్షణ అందించడంలో శక్తి యాప్ కీలకంగా ఉపయోగ పడుతుందని ఎస్సై బి లావణ్య తెలియజేశారు ప్రతి మహిళ. ప్రతి విద్యార్థిని ఈ యాప్ ను తమ మొబైల్లో నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. అలాగే, మహిళల కోసం శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 అందుబాటులో ఉందని, వీడియో కాల్, ఫోన్ కాల్ లేదా మెసేజ్ ద్వారా సహాయం కోరితే, కమాండ్ కంట్రోల్ రూమ్కు సంకేతాలు వెళ్లి, బృందాలు వెంటనే స్పందిస్తాయని వెల్లడించారు. ఈ



కార్యక్రమంలో గ్రామస్తుల తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

**డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య**

**బద్వేల్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం కోటవీధి ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవ మరియు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మురిపాల ఆవశ్యకత మరియు వ్యాధి నిరోధక టీకా ప్రాముఖ్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు ఇవ్వాలని తల్లిపాలు వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు అదేవిధంగా తల్లికి కూడా గర్భసంచి మరియు రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా దోహదపడుతుందని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డకు అనుబంధము పెరుగుతుందని బిడ్డ పెరుగుదలకు అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా ప్రతి తల్లి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా ఇప్పించాలని ప్రతి గర్భిణీ స్త్రీలైతేనేమి బాలింతలు అయితే నేమి అత్యవసర సమయంలోనూ కాన్పు సమయంలోనూ 108 ను ఉపయోగించుకొని ఆసుపత్రిలో కాన్పు జరగాలని అదేవిధంగా జననీ సురక్ష యోజన పై,జననీ శిశు సురక్ష కార్యక్రమం పై



ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజనపై, లింగ నిర్ధారణ చట్టంపై భేటీ బ చ్చావ్ బేటి పడావో మొ" కార్యక్రమాల పైన తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఏఎన్ఎం స్వాతి ఆశా కార్యకర్త అనిత అంగన్వాడి కార్యకర్తలు స్థానిక గర్భిణీ స్త్రీలు ప్రజలు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి శిక్షణ తో యజమానులు కావచ్చును

**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని టీటీడీ కళ్యాణమండపం దగ్గర బుధవారం విక్టరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణ తీసుకున్న 100మంది మహిళ లకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విక్టరీ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ విజయ కుమారి సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు గా గుంతకల్లు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు ఎమ్మార్వో రమాదేవి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా" హరి ప్రసాద్ యాదవ్, వైద్యులు డాక్టర్ హిమ బిందు శ్రీ సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్ జెడ్పిటిసి కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం



జరిగింది. స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించే స్వయం ఉపాధి శిక్షణ పొంది నైపుణ్యాన్ని పెంచుకొని యజమానుల కింద పని చేయకుండా సొంత వ్యాపారం చేసుకునేందుకు



తోడ్పాటును ఇస్తున్న విక్టరీ ఫౌండేషన్ కృషి ని అభినందించడం జరిగింది.

# రాష్ట్రంలో రాజ్యమేలుతున్న నారావారి రెడ్ బుక్ రాజ్యం

- ఆగని టీడీపీ గుండాల దాడులు
- పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో హింసాకాండకు పాల్పడిన టీడీపీ మూకలు
- ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై టీడీపీ గుండాలు దాడి హేయమైన చర్య
- ఓటమి భయంతో నీచ రాజకీయాలు
- రోజురోజుకీ రెచ్చిపోతున్న దౌర్జన్యాలు
- తీరు మార్చుకోకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారు
- వైసిపి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు

**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలనకు బదులు నారావారి రెడ్ బుక్ రాజ్యం రాజ్యమేలుతోందని వైసిపి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ఆరోపించారు. వైఎస్సార్సీపీ స్టేట్ బీసీ సెల్ అధ్యక్షులు , ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై పులివెందులలో టిడిపి గుండాలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. అత్యంత దారుణంగా టిడిపి గుండాలు ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కడప జిల్లా పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీ మూకలు ఇష్టానుసారంగా రెచ్చిపోయారన్నారు. వైఎస్సార్ కుటుంబానికి అడ్డగా నిలిచిన పులివెందులలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసిపి గెలుస్తుందని తెలిసి చంద్రబాబు ప్రభుత్వం రౌడీయిజానికి పాల్పడిందన్నారు. పోలీసులను రౌడీలను ప్రయోగించి హింసా రాజకీయాలకు తెరలేపారన్నారు. ఇప్పటి



నుంచే టీడీపీ లో పెద బాబు, చిన బాబు కు ఓటమి భయం పట్టుకుందని విమర్శించారు. వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్డు ఎక్కితే చాలు టీడీపీలో భయం పుట్టుకుందన్నారు. అందుకే వైసీపీ క్యాడర్ పై చీటికిమాటికి టీడీపీ గూండాలు దాడులు చేస్తున్నారన్నారు. ఈ దాడి రాష్ట్ర బీసీ నాయకులు రమేష్ యాదవ్ మీద జరిగిన దాడి మాత్రమే కాదని రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల మీద జరిగిన దాడిగా భావిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారని అందుకు నిదర్శనంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలు



ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా ,అరాచక పద్ధతిలో గెలిపించాలని టిడిపి నేతలు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి మూకలు తీరు మార్చుకో పోతే భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వస్తుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హితువు పలికారు.

# నాలుగు అంగన్వాడి కేంద్రాలకు ఆట వస్తువులు మరియు ఒక అంగన్వాడీ కేంద్రానికి బట్టలు పంపిణీ

**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని కొత్తకోట, మస్తాన్ పేట్ 1 మరియు 2 బెంచ్ కొట్టాల2 అంగన్వాడి కేంద్రాలకి బుధవారం ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో ఆట వస్తువులు మరియు బట్టలు పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఒకటవ పట్టణ సిఐ.బి. మనోహర్ ఆ నలుగురు సేవా సమితి అధ్యక్షుడు మంజుల వెంకటేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి ఐ మనోహర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రంగా లేని కారణంగా అనారోగ్యంతో ఉంటారని తెలిపారు.పిల్లలకు మంచి విద్యను ఆహారము ఆటలు అందించే దానికి అన్ని విధాలు గా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది.దాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకి పిల్లలను మంచి ప్రయోజకులుగా చేయడానికి ఎటువంటి నేర ప్రవృత్తి గాని అసాంఘిక కార్యకలాపాలు కానీ పాల్పడకుండా పిల్లలని మంచి మార్గం వైపు తల్లిదండ్రులు ప్రోత్సహించా లని మంచి మార్గం వైపు నడిచేటువంటి విద్యార్థులకు వారి కుటుంబాలకు ఆ నలుగురు సేవా సమితి అండగా ఉండి వారి యొక్క బాగోగులు విషయంలో మరింత మంది స్వచ్ఛంద సంస్థల ద్వారా మీకు సహకరించడానికి ప్రయత్నం చేస్తా తెలిపారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, సువాసిని ,శ్రీదేవి నాగమణి, జూల్యా కుమారి,ఏపీ చక్రపాణి, పురుషోత్తం, అశోక్, రవితేజ పాల్గొనడం జరిగినది.



## సామాజిక కార్యకర్తగా రుద్రతేజ

**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురంలో ని గ్రామానికిచెందిన జి,రుద్ర తేజ, గుంతకల్లు లోని ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. 10వ తరగతి చదివి చాలా సామాజిక కార్యక్రమాలు చేస్తున్నాడు కొన్ని రోజుల క్రితం అతను డిజిటల్ యువ సంసద్ కు ఎంపికయ్యాడు. కేంద్ర విద్యా పథకానికి క్యాంపింగ్ చేసి కేంద్రీయ క్విజ్ లో గెలిచాడు.ఆయన తెల్లటి చెత్త కాగితాలను సేకరించి పుస్తకాలలాగా తయారు చేసి పేద పిల్లలకు దానం చేశారు. మరియు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు.జి.రుద్రతేజ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రేరణగా తీసుకున్నారు.



## రాష్ట్ర డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన తుడా చైర్మన్..

**ఆగస్ట్ 7 తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారిని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు విజయవాడలోని డిజిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపి గారిని దుస్సాలువతో సత్కరించి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం కొద్దిసేపు ఇరువురు ఏకాంతంగా చర్చించారు.



## రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

**ఆగస్ట్ 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ని విజయవాడలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ ని దుస్సాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం తుడాభివృద్ధిపై చర్చించారు. తుడా లేఔట్స్, శెట్టిపల్లి భూముల సమస్యను, తిరుపతికి ఐకాన్ గా నిర్మిస్తున్న తుడా టవర్స్ వివరాలను ప్రిన్సిపల్ సెక్రెటరీకి వివరించారు. గత ప్రభుత్వ హయాంలో తుడా నిధులను పూర్తిగా దుర్వినియోగం చేశారని, తుడాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ స్పందిస్తూ తుడా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



## పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ ఉద్యోగులుకు ఘనంగా సన్మానం

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం ఐదు సంవత్సరాల పాటు గెద్దనాపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు విజయ్ కుమార్ సురేష్ సచివాలయ ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమం బుధవారం ఆసచివాలయ ఆవరణలో నిర్వహించారు. గెద్దనాపల్లి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పంతం సీతారామ నెహ్రూ అధ్యక్షతన జరిపించారు. సర్పంచ్ మొల్లేటి గంగాభవాని గంగాధర్ ఆద్వర్యంలో నిర్వహించి న కార్యక్రమం లో కొత్త పాత ఉద్యోగులు పాల్గొన్నారు. వారి కి సర్పంచ్ వార్డు సభ్యులు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేసి మెమొంటోలు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి సన్మానం పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోవారుడు మెంబర్ లు భీశెటి శివాజీ నామన నాగేశ్వరరావు పంతం దాసు బిరిసి రాజేష్ జ్యోతుల దొరబాబు దాడి త్రిమూర్తులు పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వివి రమణ ఇనకోటి గంగాధర్ పలువురు ఉన్నారు.



## కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం బలబద్రపురం గ్రామంలో జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మారోతు శివ గణేష్ నీ పరామర్శించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఇటీవల శివ గణేష్ అన్నయ్య బైక్ ఆక్సిడెంట్ వలన స్వర్గస్తులవ్వడం తో ఈరోజు బలభద్రపురం గ్రామం లో గణేష్ మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.పరామర్శించిన వారిలో కాయల మణికంఠ, గంధం సిద్దేశ్వరరావు, మోటిపల్లి మధు, బాబులు, మాదారపు వీరబాబు, పాలెం బాబీ తదితరులు ఉన్నారు



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు 48 మందిపై కేసులు

**బాపట్ల ఆగస్టు 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు సోమ, మంగళవారాల్లో జరిగిన ఈ డ్రైవ్‌లో 48 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఆగస్టు నెలలో జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లు నియమితకాలంగా కొనసాగుతాయని, హెల్మెట్ ధారణ, అతివేగం, బ్లాక్ స్పాట్‌లు వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు.



### కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి

జగ్గంపేట మండలం, బలబద్రపురం గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించిన, జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ గారి సోదరుడు మరోతి గోపాలరావు గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌరవ శ్రీ తోట శ్రీ రాంజీ గారు, జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా గారు, జగ్గంపేట నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు కరుటూరు వీర్రాజు గారు జిల్లా ప్రధాన కార్యదర్శి వరుపుల సూరిబాబు గారు, గుర్రపాలెం సర్పంచ్ చీపురుపల్లి రాఘవగారు, జగ్గంపేట నియోజకవర్గం యువత అధ్యక్షులు నక్క రెడ్డి విష్ణు చక్రవర్తి గారు, జగ్గంపేట మండలం ఉపాధ్యక్షులు భూమాడి గణపతి రావు గారు, జగ్గంపేట మండలం ప్రధాన కార్యదర్శి సప్ప రఘునాథ్, గాది కృష్ణ గారు,జగ్గంపేట మండల యువత అధ్యక్షులు పడాల రాజేష్ గారు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్ గారు, నకిరేడ్డి ప్రసాద్ గారు తదితరులుకాకినాడ జిల్లా జగ్గంపేట



# పెండింగ్ జీతాలు చెల్లించాలి అర్చకుల ఆవేదన

**తాళ్లపూడి,ఆగస్టు6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్ళపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో గత 25 సంవత్సరముల నుండి పూజలు నిర్వహిస్తున్నామని అర్చక స్వామి కౌతరపు విశ్వ నాథ శర్మ అన్నారు. సుమారు గా 16 నెలలు నుండి జీతం, పడితరం, స్వీపరు జీతం, పెండింగ్లో ఉన్నాయని, 2025 మే నెలలో అప్పటి వరకు ఈవోగా పనిచేసిన సోమాల శివ ఈవో బదిలీ అవ్వడం జరిగింది. సదరు విషయం గురించి లోగడనే అసిస్టెంట్ కమీషర్ కి తెలియపర్చగా ఈవో శివ సమక్షంలో ప్రస్తుతం దేవస్థానం అకౌంటు నందు సొమ్ము లేదని శిస్థులు వసూలు అయిన తరువాత చెల్లించగ లమని తెలియపరిచారు, కాని ఏవిధమైన చెల్లింపులు జరగలే దన్నారు. ఈవో శివ బదిలీ అయ్యే సమాయానికి 2,23,000/-జీతం ఇవ్వాలని అన్నారు. చెరుకుమిల్లి గ్రామా నికి చెందిన వీరేంద్రనాథ్ అర్చకులు మాట్లాడుతూ దాదాపు పాత ఈవో శివ ఆధ్వర్యంలో 50 60 దేవాల యాలు ఉన్నాయని ఆ దేవాల యాలు సొమ్ము తన ఇంటి నిర్మాణానికి ఖర్చు చేసే వారిని అన్నారు. దేవాలయాలకు సంబంధించిన లెక్కలు మార్చి నుండి మార్చి కి ఎప్పుడు సరి చేయలేదని అన్నారు. మా జీతాల కోసం దేవాలయాల్లో పూజలు మానేసి కార్యాల యాల చుట్టూ తిరగలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి మా జీతా లు మాకు సకాలంలో వచ్చేలా చేయకపోతే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. నూతన ఈవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న నామా. సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ తాను ఈ.వో. గా బాధ్యత తీసుకుని రెండు నెలలు కావ స్తుందని,




అర్చకులకు రావల సిన పూర్వపు బకాయి లను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సకాలంలో అందేలా కృషి చేస్తానని అన్నారు. కార్యనిర్వాహణ అధికారి నామా. సూర్య ప్రకాశరావుకు, మండల రెవెన్యూ అధికారి మరియు పోలీసు శాఖకు వినతిపత్రం అందించామని అన్నారు

# ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలి

– ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వై రాజేష్

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నిరంతరం పోరాట పటిమతో ఉద్యోగుల డిమాండ్స్ కొరకు రాజీలేని పోరాటం చేస్తూ ఉద్యోగుల హక్కులే లక్ష్యంగా ఉద్యోగులకు బకాయిగా ఉన్న 30 వేల కోట్ల రూపాయలు, పి.ఆర్.సి , ఐ .ఆర్,, డి. ఏ, సరెండర్ లీవ్స్ , ప్రధానమైన డిమాండ్స్ కొరకు ఏపి.జి.ఈ. ఏ రాష్ట్ర అధ్యక్షులు కె. ఆర్.సూర్యనారాయణ ఉద్యోగుల కోసం ప్రభుత్వంతో సమస్యల పై పోరాటం చేస్తూ... ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగుల కొరకు చేపట్టారు. ఆ కార్యక్రమమే “రండి – టి...తాగుతూ మాట్లాడుకుందాం. ఈ కార్యక్రమాన్ని మంగళవారం నాడు పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నుండి ఉద్యోగులకు రావాల్సిన 31000 కోట్ల బకాయిలు ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి ఎంత చెల్లించాలి, ఎంత అనేది సర్వీస్ రిజిస్టర్ లో డి.డి. ఓ ద్వారా పొందుపరిచారో ఆ ఉద్యోగికి బాండ్స్ రూపంలో ఎప్పుడు చెల్లిస్తారని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి , ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ రేటుకు చెల్లించమని ఒక వీడియో రూపంలో ఉద్యోగుల ముందుకు ఉంచారు. ఈ విషయం ప్రతి ఉద్యోగికి చేరే విధంగా రేపటి నుండి మిగతా ఉద్యోగులకు చేరవేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పొందూరు సమితి అధ్యక్షులు వై రాజేష్, ప్రధాన కార్యదర్శి, జి.భాస్కర రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ పట్నాన సంతోష్ ,



వైస్ ప్రెసిడెంట్ సునీల్ రాజ్ కుమార్ పండా , ఇతర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తే జరిమానా

. పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించిన అధికారులు

**తాళ్లపూడి,ఆగస్టు6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో ప్లాస్టి క్ వాడకం విపరీతంగా పెరుగు తున్న దృష్ట్యా ప్రజలు ఆందోళ న చెందుతున్నారు అనే వార్త తాళ్లపూడి యువ ప్రెస్ టీం ప్రచురించిన విషయం పాఠకు లందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలోనే తాళ్లపూడి మండలం మలకపల్లిలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శాంతామణి ఆధ్వర్యంలో బుధవారం ఫాస్ట్ ఫుడ్, కర్రీ పాయింట్స్, పానీ పూరి, కిరాణా, మరియు టీ దుకా ణాలలో తనిఖీలు నిర్వహిం చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని హెచ్చరిం చారు. మొదటి విడతగా 5000 రూపాయలు రెండో విడతగా 10000 రూపాయలు జరినామా విధిస్తామని, దుకా ణదారులలో అప్పటికి చైతన్యం రాకపోతే చట్టప రమైన చర్యలు తీసుకుంటా మని అన్నారు. వేడి వేడి టీ కవర్లో పార్సిల్ అలాగే వేడి వేడి కూరలు కవర్లలో పార్సిల్ చేసినవి ప్రజలు తినవద్దని హితవు పలికారు. వేడి వేడి పదార్థాలు



ప్లాస్టిక్ కవర్ల ద్వారా శరీరం లోపలికి వెళితే క్యాన్సర్ బారిన పడతారని ప్రజలం దరూ గమనించాలన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ వాడకం పై ప్రజల్లో కూడా అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ప్లాస్టిక్



నిషేధించాలని అధికారులు చెబుతున్నారు సరే కానీ అసలు ప్లాస్టిక్ తయారు చేసే సంస్థలపై చర్యలు తీసుకొని ఉత్పత్తిని నిషేధిస్తే సరిపోతుంది కదా అని పలువురు అభిప్రాయాల ను వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ సెక్రెటరీ కామేశ్వరి మరి యు సిబ్బంది పాల్గొన్నారు

# పి 4 పై గ్రామ పంచాయతీ సెక్రటరీలు దృష్టి సాదించాలి





**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 విధానం ద్వారా బడుగు బలహీన వర్గాలు వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీవో కే ఉషారాణి తాసిల్దార్ క్రాంతి కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు సెక్రెటరీలు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ పి 4 పథకం ద్వారా పేద ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సచివాలయం సిబ్బందితో మీరు ముందు కెళ్లాలన్నారు. మండల వ్యాప్తంగా గ్రామసభలు ఏర్పాటు చేసి తెలియజేయాలన్నారు. ఈ పథకం ద్వారా వారికి బంగారు కుటుంబం లు గా చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పి 4 కార్యక్రమానికి అధికారులు ముందుండి విజయవంతం చేయాలని అందులకు రెవెన్యూ సిబ్బంది కూడా సహకరిస్తారని ఆయన కోరారు. ఆర్ డబ్ల్యు ఎస్ కిషోర్ కుమార్ సచివాలయం సిబ్బంది మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సియం గారూ! నిధులు వెల్లువ అంతా రాజధాని అమరావతికేనా?

అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయ భవనాలకు నిధులు మంజూరుకు కూటమి ప్రభుత్వానికి మనస్సు రాదా?

వెనుకబడిన రాయచోటికి జిల్లా కేంద్రం హోదా మిగల్చరా!

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం, వివక్షతల వల్ల మరోసారి గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి కారణం అవుతారా?


గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు విధానమే నినాదంగా ఉద్యమించడమే ప్రజలకు శరణ్యమా!,తక్షణ కర్తవ్యమా?

రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి

**రాయచోటి ఆగస్టు 06 (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ధ్యాస, శ్వాస అంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు మళ్ళింపు కేవలం రాష్ట్ర రాజధాని అమరావతికేనా? అన్నమయ్య జిల్లా లాంటి నూతన జిల్లాల కలెక్టర్ కార్యాలయ సముదాయ భవనాలకు నిధులు మంజూరుకు మనస్సు రాదా అని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రశ్నించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధికే మాత్రమే రాష్ట్ర బడ్జెట్ అంతా కేటాయించి, పాలనలో తెలంగాణ ప్రజల భాగస్వామ్యం తగ్గించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దోహద పడిన విషయాన్ని మరిచి పోకూడదని గుర్తు చేశారు.నేడు మిడియా ద్వారా విస్తృతంగా ప్రచారం జరుగుతున్నట్లు వెనుకబడిన రాయచోటికి జిల్లా కేంద్రం హోదా మిగుల్చతారా! లేదా? అనే అంశాన్ని సమాధానంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం సముదాయ భవనాలకు నిధులు మంజూరు చేయడంతో ప్రజలలోని అనుమానాలను, అపోహాలను పటాపంచలు చేయగలరని ఆయన తెలిపారు.అలా కాకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం, వివక్షతలను ప్రదర్శించితే మరోసారి గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కారణం అవుతుందని ఆయన తెలిపారు.గ్రేటర్ రాయలసీమ ప్రాంతంలోని ఉమ్మడి జిల్లాలైన కడప,కర్నూలు, ప్రకాశం, నెల్లూరు , చిత్తూరు, అనంతపురం చెందిన ప్రజలు గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు విధానమే నినాదంగా ఉద్యమించడమే శరణ్యమని,తక్షణ కర్తవ్యంగా భావించి కదిలే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన తెలిపారు.



## గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా బొండా శ్రీనుబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా గండేపల్లి ఆగస్టు 6: గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా సుబ్బయ్యమ్మ పేట గ్రామానికి కి చెందిన బీసీ డీ తూర్పు కాపు కులానికి చెందిన బొండా శీను బాబును జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు. ఈయన గతంలో సుబ్బయ్య మ్మపేట సర్పంచ్ గా కూడా పనిచేశారు. శ్రీను బాబుకు టిడిపి నేతలు పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మండల పార్టీ ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ వారిని నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ మండల అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో గండేపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేయడం జరుగుతుందన్న అన్నారు. పార్టీకి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## యూట్యూబ్‌లో చూసి భర్తను ఎలా చంపాలో ప్రియుడికి చెప్పిన భార్య




**మద్యం తాగించి..చెవిలో పురుగుల మందు పోసి హత్య చేసిన ప్రియుడు**

**అనంతరం భర్త కనబడటం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య**

**కరీంనగర్ జిల్లా** కేంద్రంలోని గ్రంథాలయంలో స్వీపర్గా పనిచేస్తూ తన భార్య రమాదేవి, ఇరవై ఏళ్ళ వయసు దాటిన కొడుకు, కూతుర్లను పోషిస్తున్న సంపత్(45) భార్య రమాదేవి సర్వపిండి విక్రయిస్తుండగా, తరచూ ఆమె వద్ద సర్వపిండి కోసం వచ్చి పరిచయం పెంచుకున్న కర్రె రాజయ్య(50) వీరి పరిచయం వివాహేతర సంబంధంగా మారడంతో ఎలాగైనా సంపత్ అడ్డు తొలగించుకోవాలని యూట్యూబ్‌లో చూసి పథకం వేసిన భార్య రమాదేవి ఎవరి చెవిలోనైనా గడ్డి మందు పోస్తే చనిపోతారని యూట్యూబ్‌లో చూసి అదే పద్ధతిలో హత్య చేయాలని ప్రియుడికి సూచించిన రమాదేవి పార్టీ చేసుకుందామని పిలిచి బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద సంపత్‌తో కలిసి మద్యం సేవించిన రమాదేవి ప్రియుడు రాజయ్య అతని స్నేహితుడు శ్రీనివాస్ మద్యం మత్తులో తూలుతూ కింద పడిపోగానే చెవిలో గడ్డి మందు పోసి, అతను చనిపోగానే రమాదేవికి ఫోన్ చేసి సంపత్ చనిపోయాడని తెలిపిన రాజయ్య మరుసటి రోజు భర్త కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేసి, ఆగస్టు 1వ తేదీన మృతదేహం దొరికిందని తామే పోలీసులకు తెలిపిన రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ భర్త మృతికి కారణాలు తెలుసుకోకుండా, మృతదేహానికి పోస్టుమార్టం చేయొద్దని అడగడంతో రమాదేవిపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు కాల్ డేటా, ఫోన్ లొకేషన్, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అదుపులోకి తీసుకొని విచారించగా తామే హత్య చేసినట్టు అంగీకరించిన రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ దీంతో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించిన పోలీసులు

## పి.వి.ఎన్. మాధవ్‌కు బాపట్ల ఎమ్మెల్యే సత్కారం



**బాపట్ల ఆగస్టు 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పి.వి.ఎన్. మాధవ్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, బాపట్ల నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఆయనను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపికైన మాధవ్ ని శాలువాతో సత్కరించి, హారతులతో సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేయడంలో మాధవ్ కీలక పాత్ర పోషిస్తారనే విశ్వాసం ఉందన్నారు. పార్టీకి నూతన ఉత్సాహాన్ని తీసుకువచ్చే నేతగా ఆయన మారుతారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీజేపీ స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మస్తాన్ వలి



**సిద్ధవటం ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి న్యూస్)** కాంగ్రెస్ పార్టీ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా మస్తాన్ వలీ ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన మరికొన్ని ఉన్నత పదవులు పొందాలని కోరు కుంటున్నానని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

కూటమి ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం సాధ్యం

చేనేతలకు అండగా ఏ.పీ.సియం చంద్రబాబు

## నేటి నుంచి నేతన్నకు ఉచిత విద్యుత్ పథకం అమలు.



**125 కోట్లతో 50 వేగ మగ్గాలు 50 వేల మరమగ్గాలకు లబ్ది**

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, మరియు సంక్షేమం కోసం చిత్తశుద్ధితోనే పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యం**

**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**

**రాయచోటి ఆగస్టు 06 (ప్రజాజ్యోతి)** 2024 సార్వత్రిక ఎన్నికల హామీ మేరకు, చేనేతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ఏ.పీ సర్కార్ ఆగస్టు 7 నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్న దరిమిలా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి కృషికి దర్పణం అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు బుధవారం నాడు గాజుల ఖాదర్ బాషా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఇది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఇప్పటికే చేనేతల అభ్యున్నతికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వం నేటి నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు పరచి నేతన్నలకు దన్నుగా నిలవనుందని చెప్పారు అంతేకాకుండా మగ్గాలకు 200 యూనిట్లుమరమగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ను అందించి వారి జీవితాలలో వెలుగులు చంద్రబాబు నాయుడు గారు నింపుతున్నారని తెలియజేశారు. 125 కోట్ల రూపాయలు వెచ్చించి, ఉన్నత ఆశయంతో అమలు పరస్తున్న ఈ పథకం ద్వారా 50 వేగ మగ్గాలు15 వేల మర మగ్గాల వారికి లబ్ది చేకూర్చనుందని గాజుల ఖాదర్బాషా వివరించారు.ఆంధ్రప్రదేశ్ లో నిరుపేద లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ఆంధ్ర రాష్ట్రగౌరవముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు రాత్రింప గళ్లు నిరంతర శ్రామికునిగా కష్టపడుతున్నారనిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి గారి ఆలోచనల నుంచి ఉద్భవించిన పి4 పథకానికి అత్యంత ఆదరణలభిస్తుందన్నారు ఈ పథకానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన పిలుపుకు స్పందించి పలువురు ముందుకు రావడం పి4 పథకం సామాజిక కోణాన్ని తెలియజేస్తోందన్నీ ప్రజలు ప్రశంసలందుకుంటోదన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి గంగాధర్ రెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యులు రాజాన రాజేష్ దంపతులకు ఘన సన్మానం

రాజేష్ సేవలను గుర్తించిన జేజీఆర్ హాస్పిటల్ యాజమాన్యం

**అన్నవరం ఆగస్టు 5 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** అన్నవరం గ్రామీణ వైద్యులు బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రచార సహాయ కార్యదర్శి రాజాన రాజేష్ పార్వతి దంపతులకు జేజీఆర్ హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం జేజీఆర్ హాస్పిటల్ లో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యులు రాజాన రాజేష్ పార్వతి దంపతులకు జేజీఆర్ హాస్పటల్ డాక్టర్ జోగ వీర బాలాజీ, డాక్టర్ జోగా శ్రీలత మరియు రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ గణపతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన్యుని సత్యనారాయణ (కోటిబాబు) చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ గణపతి రావు మాట్లాడుతూ రాజాన రాజేష్ పార్వతి దంపతులు గ్రామీణ వైద్యులుగా మండపం, పారుపాక, అన్నవరం గ్రామాలలో వైద్య సేవలు అందిస్తూ గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారని. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే ఇంటికి వెళ్లి తన వంతు వైద్య సేవలు అందిస్తున్నారని మరియు కరోనా సమయంలో గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా కూరగాయలు, భోజనాలు, మజ్జిగ, మంచినీరు వంటి పంపిణీ కార్యక్రమాలు చేసిన గ్రామీణ వైద్యులు రాజాన రాజేష్ పార్వతి దంపతులకు సన్మానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులకు పిఠాపురం జేజీఆర్ హాస్పిటల్ డాక్టర్స్ , డాక్టర్ జోగా వీర బాలాజీ (ఎం.డి, జనరల్ మెడిసిన్, గోల్డ్ మెడలిస్ట్ ), డాక్టర్ శ్రీమతి జోగా శ్రీలత (ఎం.బి.బి.ఎస్, డి జి ఓ)గార్లచే సీజనల్ వ్యాధులు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన్యుని



సత్యనారాయణ (కోటిబాబు) రాష్ట్ర కోశాధికారి యండపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లాడి ఈశ్వరరావు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రపు వినోద్ కుమార్. గ్రంధి వెంకటరమణ, దాసు, సతీష్, డాక్టర్ వైయస్ మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా. మండలాల అధ్యక్ష కార్యదర్శులు, సుమారు 200 మంది బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి బీసీ బాలికల వసతి గృహంలో ఘనంగా ఫ్రెషర్స్ డే

**( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు.06** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి బీసీ బాలికల వసతి గృహంలో ఫ్రెషర్స్ డే వసతి గృహ అధికారిణి గిరిజా దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. చంద్రావతి, మాజీ జెడ్పిటిసి ఎల్.ఈ పుష్పావతమ్మ హాజరై విద్యార్థినీలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దుర్తి బాలికల వసతి గృహనికి రాష్ట్రంలో మంచి పేరుందని వసతి గృహ అధికారిణి గిరిజాదేవి వసతి గృహంలో వున్న అన్ని సమస్యలు తీర్చడానికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ను పలుమార్లు కలిసి వసతుల కల్పన సాధించి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. ముఖ్యంగా వసతి గృహంలో ఆరవ తరగతి లో నూతనంగ చేరిన విద్యార్థినీలు ఇంటి మీద బెంగ పడకుండా చదువు మీద శ్రద్ధ పెంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇటువంటి వసతి గృహము లో సీట్ రావడం గొప్ప విషయం అని చక్కగా వసతులు, చక్కని చదువు ఇక్కడ దొరుకుతుందని వారు తెలిపారు. గిరిజాదేవి పిల్లలకు అందిస్తున్న వసతులు ఆహారము చాలా అద్భుతంగా ఉన్నాయని అందువలన విద్యార్థినిలు ఇంటిపై బెంగాను వదులుకొని సాటి విద్యార్థినీలతో కలిసిపోయి చక్కగా చదువుకొని జీవితంలో ఎదగాలని వారు కోరారు. వసతి గృహం అధికారిణి గిరిజా దేవి మాట్లాడుతూ రైతులు రైతు కూలీల పిల్లలు వసతి పొంది చదువుకుంటున్న ఈ వసతీ గృహ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. అందరి సహకారంతో వసతి గృహాన్ని తీర్చి దిద్దుకుందామని తెలిపారు . ఈ సందర్భంగా విద్యార్థినీలు ఆటపాటలతో చక్కని సంస్కృతిక కార్యక్రమాలు ఆనందంగా పండుగల నిర్వహించారు. వసతి గృహ అధికారిణి గిరిజా దేవి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు యల్.ఇ.పుష్పవతిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి వసతి గృహాధికారిణి గిరిజాదేవి వెల్దుర్తి బాలికల ఉన్నత పాఠశాల




ప్రధానోపాధ్యాయురాలు కె.చంద్రవతి, మాజీ జడ్పిటిసి యల్.ఇ. పుష్పావతి, హిందీ పండిట్ గఫూర్ , వెల్దుర్తి బాలికల ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ దాదపోగు రాజేష్, ఉపాధ్యాయునీలు, ఆరవ తరగతి విద్యార్థినిలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో నాటు తుపాకితో దాడి ప్రధాన నిందితుడు అరెస్ట్

శృంగధార గ్రామంలో ఘటన, ఇద్దరికీ గాయాలు

**అన్నవరం ఆగస్టు 6 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా శంఖవరం మండలం శృంగధార గ్రామంలో నాటు తుపాకితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. పెదమల్లాపురం పంచాయతీకి చెందిన ముర్ల మణికుమార్ అలియాస్ గబ్బర్ సింగ్ అనే నిందితుడు, అక్రమ సంబంధం నేపథ్యంగా, ఆగస్టు 3. తేదీ అర్ధరాత్రి సమయంలో కాకూరి చంద్రయ్య అనే వ్యక్తి మరియు అతని భార్య సూర్యవతి మీద కాల్పులు జరిపాడు. ఈ దాడిలో భార్యాభర్తలు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. తాజాగా నిందితుడు మణికుమార్‌ను పెదమల్లాపురం శివారులో అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి నాటు తుపాకి మరియు మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కృషిలో ప్రత్తిపాడు సీఐ బి. సూర్య అప్పారావు, అన్నవరం ఎస్సైలు జి. శ్రీహరిబాబు, ఎల్. ప్రసాద్ మరియు పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించారని, వారిని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ అభినందించారు. నిందితుడిని



కోర్టుకు హాజరు పరచనున్నట్లు పెద్దాపురం డీఎస్పీ డి. శ్రీహరిరాజు తెలిపారు.

# లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రంజాన్ మరియు బ్రదర్ బషీర్ బర్తడే సందర్భంగా రక్తదానం

**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** బుధవారం గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ మరియు వారి తమ్ముడు ఏ నెగిటివ్ లెజెండ్ బ్రదర్ బషీర్ ఇరువురి అన్నదమ్ములు ఒకటే రోజు పుట్టినరోజు రావడం తో ఇది చాలా సంతోషకరంగా ఈ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మనోహర్ చేతుల మీదగా మొక్కలు నాటడం జరిగింది. అలాగే పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం సందర్భంగా మా మీద అభిమానంతో ముగ్గురు రక్తదాతలు రక్తదానం చేశారు. ఒకరు ఏ నెగిటివ్ బషీర్ రెండు ఏ పాజిటివ్ మోదీన్ సాబ్ మూడవది బి పాజిటివ్ ఆటో శాంతయ్య వీర ముగ్గురు రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రెండవది ముఖ్య అతిథులు గా ఉన్రవకొండకు చెందిన యూట్యూబ్ వీర వాళ్ల టీము రావడం జరిగింది. మూడవది గుంతకల్లు రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రెహమాన్ ప్రెసిడెంట్ గులాం మహమ్మద్ కార్యక్రమానికి జరిగింది. రంజాన్,బషీర్ మాట్లాడుతూ లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ సేవలు అభినంది స్తూ ఇలాంటి సేవలు మీకు ఎల్లప్పుడూ మా సపోర్టు ఉంటుందని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు ఆయుష ఆరోగ్యంతో ఉండాలని ముఖ్య అతిథులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ సోమశేఖర్,లెజెండ్ ఖాజావలి,



ఫాదర్ రాము, రవి ,జై కృష్ణ, ఏ పాజిటివ్ రామకృష్ణ మరియు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన బాపట్ల మున్సిపాలిటీలో అధికారుల సమీక్షా సమావేశం

**బాపట్ల ఆగస్టు 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాల మేరకు బాపట్ల మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నివారణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి విజయమ్మ, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. నీటి నిల్వలు తొలగింపు, ప్లాస్టిక్ వ్యర్థాల పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, తాగునీటి సరఫరా, క్లోరిన్ పరీక్షలు, డ్రైనేజీలలో యాంటీ లార్వా పిచికారీలను నిత్యం నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈఈ యస్.యస్. కృష్ణారెడ్డి, ఆరోగ్య కేంద్రాల వైద్యులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణ తదితరులు పాల్గొన్నారు.



## విధులపట్ల నిర్లక్ష్యం ఉండరాదు జిల్లా కలెక్టర్

**బాపట్ల ఆగస్ట్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు. ఈదుపల్లిలో డెంగ్యూ మృతిపై స్పందించిన కలెక్టర్, మంచినీటిలో దోమల లార్వా పెరుగుతున్నందున నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డ్రమ్ములు మూతపెట్టాలని, నీటి నిల్వపై ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు తడి, పొడి చెత్తను సక్రమంగా నివారించాలన్నారు. నీటి సరఫరా యుద్ధప్రాతిపదికన చేయాలని, విడుదలకు ముందు క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం నుండి శనివారంను ప్రతిష్టాత్మకంగా తహసీల్దార్, పంచాయతీ, వైద్యాధికారులు ఇంటింటికి వెళ్లి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డా. విజయమ్మ, డిపిఓ ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.



## గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడిగా సుంకవిల్లి రమేష్

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** గండేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సుంకవిల్లి రమేష్ ను గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియమించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గండేపల్లి తెలుగు యువత మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షుడు నవీన్ కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహన రావుతో కలిసి మండలంలో టిడిపిని మరింత బలోపేతం చేసి యువతకు తెలుగుదేశం పార్టీలో మంచి అవకాశాలు కల్పిస్తూ నూతన ఉత్సాహంతో అటు ప్రభుత్వానికి ఇటు పార్టీకి వారదులుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ లోకి యువత వచ్చి పని చేసే విధంగా పార్టీని ముందుకు నడిపించి పార్టీ 2029లో మళ్లీ అధికారంలో రావడానికి ఇప్పటినుంచి కష్టపడి పని చేస్తామని అన్నారు. యువత అధ్యక్షుడిగా నియమితులైన రమేష్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వెలిగల్లులో ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులుతో శ్రీకాంత్ రెడ్డి మమేకం.

**గాలివీడు ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** గాలివీడు మండలం వెలిగల్లులో బుధవారం సాయంత్రం ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు తో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు. ప్రజల కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. వివాహ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి గాలివీడు మండలం గండిమడుగు మాజీ చైర్మన్ కొట్టాల ప్రసాద్ కుమారుడికి బుధవారం ఉదయం వివాహం కాగా, వారి నివాసానికి సాయంత్రం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పరామర్శ...వెలిగల్లు గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకుడు బాబా పక్రుద్దీన్ ను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషణ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి,సర్పంచ్ లు చెన్నకేశవ రెడ్డి,రామాంజులు రెడ్డి,వాటర్ షెడ్ చైర్మన్ రమణారెడ్డి,మైనార్టీ నాయకులు ఖలీల్, మహిళ అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ, వైసీపీ నాయకులు ఇందుకూరి రమణా రెడ్డి, మద్దిరాల భానుమూర్తి రెడ్డి, దాసరి మధుసూదన్ రెడ్డి శంకర్ నాయక్,యూత్ వెంకట్రమణ రెడ్డి, విశ్వనాథ రెడ్డి,బీసీ నాయకుడు రెడ్డి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సైనికుల సమస్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులను కలిసిన తాండ్ర సాంబశివరావు



**బాపట్ల ఆగస్టు 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌ను బాపట్ల బీజేపీ కార్యాలయంలో కలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూముల కోసం అప్లికేషన్‌పై మూడు సంవత్సరాల పరిమితి తొలగింపు, జిల్లాలో సైనిక్ వెల్ఫేర్ ఆఫీసుల ఏర్పాటు, ఉద్యోగాల్లో వయస్సు సడలింపు, రిజర్వేషన్ పెంపు, రేషన్ కార్డుల మంజూరు వంటి అంశాలపై చర్చించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా వర్క్‌షాప్ నిర్వహిస్తామని మాధవ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ పూజలు

శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమం



**అన్నవరం ఆగస్టు 6 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ముత్తైదువులచే ఉచిత సామూహిక వరలక్ష్మీ పూజలు నిర్వహించనున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం 22.08.2025 (ఆఖరి శుక్రవారం) ఉదయం 8.00 గంటలకు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపంలో ప్రారంభం కానుంది. భక్తులు, గ్రామస్తులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగ నిర్వాహకులు కోరుతున్నారు.

# గంజాయి పట్టివేత





- కంద్రపేట జంక్షన్ వద్ద పోలీసుల ఆకస్మిక తనిఖీలు
- 21.5 కేజీల గంజాయి స్వాధీనం
- ముగ్గురు వ్యక్తులు అరెస్ట్
- అదుపులోకి తీసుకుని,ముగ్గురిపై కేసు నమోదు
- ఒరిస్సా నుండి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్
- సి. ఐ సత్యన్నారాయణ

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలం కంద్రపేట స్మశాన వాటిక వద్ద 21.5 కేజీల గంజాయి పట్టుకున్నట్లు ఆముదాలవలస సి. ఐ సత్యన్నారాయణ తెలిపారు. కంద్రపేట జంక్షన్ వద్ద అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో స్థానిక ఎస్. ఐ బాలరాజు తన సిబ్బంది తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఆ ప్రాంగణంలో గంజాయి తో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 21.5 కేజీల గంజాయి ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సి. ఐ సత్యన్నారాయణ మాట్లాడుతూ అదుపులోకి తీసుకున్న ముగ్గురు వ్యక్తులను విచారించగా గంజాయి ఎక్కడి నుండి వస్తుందనే సమాచారాన్ని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఒరిస్సా రాష్ట్రంలో బరంపురం దగ్గర తల్లి కోట్ అనే ప్రాంతం లో నీలాచల్ పట్నాయక్ వీరు తరచుగా గంజాయి ఆమదాలవలస ట్రైన్ లో వెళ్తూ తీసుకురావడం జరిగిందన్నారు. వీరు అక్కడి నుండి గంజాయి తెచ్చుకుని వినియోగించుకుని మిగతా గంజాయి ను ఇతరులకు విక్రయించడం వంటివి చేసేవారన్నారు. వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచి రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు. వీరి ముగ్గురిపై గతంలో కూడా కేసులు నమోదు అయ్యాయని , ఇద్దరిపై దొంగతనం కేసులు నమోదు కాగా ,ఒకరిపై తొమ్మిది కేసులు నమోదు అయ్యాయన్నారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న వీరిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంకల్పం అనే కార్యక్రమం ద్వారా గత కొన్ని రోజులుగా పాఠశాలలో , కళాశాలలో , ఆమదాలవలస మున్సిపాలిటీ ప్రతీ వార్డులలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గంజాయి అక్రమంగా వినియోగించిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి రవాణా చేపట్టిన పోలీసులకు సమాచారం అందించాలని వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# ఏలేశ్వరంలో జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా





## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం ఎమ్మెల్యే

**కాకినాడ ఆగస్టు 5 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ఏలేశ్వరం జూనియర్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో, జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ మరియు సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాను బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత యుగంలో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు విస్తరించాయి. ప్రభుత్వ ప్రోత్సాహంతో యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లభించేలా అవకాశాలను కల్పించడమే ఈ జాబ్ మేళా ఉద్దేశం, అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ మేళాలో వివిధ ప్రైవేట్ కంపెనీలకు చెందిన హ్యూమన్ రిసోర్సెస్ ప్రతినిధులు పాల్గొని, నిరుద్యోగ యువతీయువకులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాల కోసం నైపుణ్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి మండల నాయకులు, కళాశాల అధ్యాపకులు, స్థానిక అధికారులు, జాబ్ మేళా నిర్వహణలో భాగస్వాములైన ఉద్యోగ కల్పన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ విధంగా ప్రభుత్వ ప్రోత్సాహంతో గ్రామీణ ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు అందించడంలో ఈ మేళా ఉపయోగకరంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం





ప్రమాదం జరిగిన మార్గమధ్యలో
మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ వారికి అంబులెన్స్
పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది

**(ప్రజా జ్యోతి న్యూస్) వెల్దుర్తి ఆగస్టు.06** డోన్ లో వివాహ వేడుకకు హాజరై తిరిగి వెళుతుండగా వెల్దుర్తి సమీపంలోని ఆటో టైరు పేలడంతో బోల్తా పడి (10మంది)గాయపడిన బేతంచర్ల మండలం ఎంబాయి రుద్రారం గ్రామస్తులను పెళ్లి వేడుకనుంచి కర్నూల్ వెళుతున్నలిపత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారులి వాహనం దిగి 108 వాహనంలో క్షతగాత్రులను తరలించి మెరుగైన వైద్యం అందించాలని కర్నూల్ సూపర్డెంట్ గారితో ఫోన్లో మాట్లాడి హుటాహుటిన తరలించారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం





**కాకినాడ ఆగస్టు 5 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** సైబర్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రత్తి పాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం సూచించారు. ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో శ్రీ భారతి విద్యానికేతన్, ఎస్ఎస్ ఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఎస్సై లక్ష్మీకాంతం ఈగల్ క్లబ్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ఈగల్ క్లబ్ ఆవశ్యకత గురించి వివరిస్తూ,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. చెడు స్నేహాలకి దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో ఈగల్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు ,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు క్రిష్ణగిరి వెల్దుర్తి మండలంలో వివిధ గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 06** వెల్దుర్తి ప్రాజెక్టు పుల్లగుమ్మి గ్రామం 1.2.3.వ సెంటర్లలో క్రిష్ణగిరి మండలం ఆలం కొండ గ్రామం కంబాలపాడు గ్రామం తల్లిపాల వారోత్సవాలు జరిపారు పుల్లగుమ్మి గ్రామంలో సిడిపిఓ లుక్ సార్ సూపర్వైజర్ శ్రీదేవి. పద్మావతి. సరస్వతి ఆధ్వర్యంలోజరిపారు సిడిపిఓ లుక్ సార్ గర్భవతులు బాలింతలు మాట్లాడుతూ పుట్టిన శిశు వు ఆరోగ్యంగా దృఢంగా ఉండాలి అంటే ఇమ్యూనిటీ పవర్ ఎక్కువ ఉండాలి ఇమ్యూనిటీ ఉండాలంటే తల్లి గర్భం దాల్చినప్పటి నుండి మంచి ఆహారం తీసుకుంటూ అంగన్వాడి సెంటర్ నుండి వచ్చే పాలు బాలమృతం గుడ్లు పండ్లు ఆకూరలు తీసుకోవడం వలన విటమిన్లు ప్రోటీన్లు అభివృద్ధి అయితాయి ప్రతి ఒక్కరూ మంచి ఆహారం తీసుకోవాల్సిందిగా గర్భవతులకు బాలింతలకు తెలియజేసినాడు క్రిష్ణగిరి మండలం ఆలంకొండ కంబాలపాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో గర్భవతులకు సీమంతాలు జరిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పుల్లగుమ్మి అంగన్వాడి టీచర్స్ ఆదిలక్ష్మి సులోచన శిరీష ఆలంకొండ వెంకటేశ్వరమ్మ కంబలపాడు మౌనిక అంగన్వాడి హెల్పర్స్ బాలింతలు గర్భవతులు గ్రామ ప్రజలు మొదలవారు పాల్గొన్నారు

## పండగ ముందు పరీక్షలు సమంజసం కాదు

**డిటిఎఫ్ అభ్యంతరం...**

**ఆమదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్ :** ఆగస్టు 15 జండా పండగ ముందు విద్యార్థులు ఎంతో సరదాగా ఆటపాటలతో సరదాగా స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటారని ఇదే సమయంలో వేడుకలకు నాలుగు రోజులు ముందు ఫార్మాటివ్ పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు డిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు పూజారి హరి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి పేడాడ కృష్ణారావు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఫార్మేటివ్ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర విద్యాశాఖ అధికారుల తీరు పట్ల డిటిఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. కొన్ని దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ఎంతో సరదాగా పాల్గొని ప్రావీణ్యం ప్రదర్శన చేస్తారని అన్నారు. సకాలంలో ఎస్సెస్మెంట్ పుస్తకాలను పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందజేయలేక ఆగస్టు 4వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన ఫార్మేటివ్ పరీక్షలను వాయిదా వేసిన అధికారులు విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆటలాడు కుంటున్నారని మండిపడ్డారు. పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన ఉపాధ్యాయులు ఇటు ఆటలు ఆడించలేక, అటు పరీక్షలకు సన్నద్ధం చేయలేక సతమతం అవుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా విద్యా శాఖ అధికారులు పునరాలోచన చేసి ఆగస్టు 15 తర్వాత పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రకటనలో కోరారు.

## మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి, గుమ్మనూరు నారాయణస్వామి కి ధన్యవాదాలు తెలిపిన: ఎస్కేపి ప్రభుత్వా డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు




**గుంతకల్లు ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** పల్లెల నుండి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి (ఎస్ కే పి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు మేము ఉదయమే కళాశాలకు మధ్యాహ్న భోజనం తీసుకురావడానికి చాలా ఉండేదని,మధ్యాహ్నానికే ఆకలితో తిరిగి ఇళ్లకు వెళ్లిపోవడం జరిగేదని ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి గత సంవత్సరం మా కళాశాలలో పర్యటించినప్పుడు మా ఆకలి కష్టాలను గురించి కళాశాల ప్రిన్సిపల్ ఎమ్మెల్యే దృష్టికి తెలియజేయడంతో మా సమస్యలను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్యంగా విద్యార్థినీలు ఆకలితో ఉండకూడదని వెంటనే స్పందించి మరుసటి రోజు నుంచే మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మంచి పౌష్టిక ఆహారాన్ని అందించి సాయంత్రం వరకు కళాశాలలో చదువుకుని మా భవిష్యత్తు మంచి కోసం ఆలోచించి మధ్యాహ్న భోజనం అందిస్తున్నందుకు ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థు లు ఎమ్మెల్యే కు వారి సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కొంతంగిలో పరామర్శ చేసిన మురళిరాజు



**కాకినాడ జులై 5 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్సీపీ నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు బుధవారం శంఖవరం మండలం కొంతంగి గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల మరణించిన సర్పంచ్ దూడల రాంబాబు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మురళిరాజు క్షేమ వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షుడు నరాల శీను, మాజీ సర్పంచ్ గింజల కొండలరావు, ఎంపీటీసీలు దడాల సతీష్, సప్పా రాంబాబు, చల్లా సత్యప్రసాద్, నేతలు బొల్లు నాగేశ్వరరావు, తూపాటి బాబ్జి, కొప్పిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నడిపిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్




**సిద్దిపేట :** సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్‌సిద్దిపేట పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 35 మంది వాహనదారులకు సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్ కౌన్సెలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓవర్ స్పీడ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో వీడియో ద్వారా మందుబా బులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, మాట్లాడుతూ. మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. మరియు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద, మరియు రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ఆ వ్యక్తికి గాని వాహనానికి గాని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపినారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు మరియు అతి వేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో ఈరోజు నుండి మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 35 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాపం.. రజిత...





**హైదరాబాద్ :** అతి మంచితనం ఎంతటి కీడు చేస్తుందో వివరించే సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. రోగి మీద జాలిపడిన ఓ సైకాలజిస్ట్.. అతడితో పరిచయం పెంచుకుంది. స్నేహం చేసింది. చివరకు అతడిని ప్రేమించింది. తల్లిదండ్రులకు తన ప్రేమ విషయం చెప్పింది. కానీ వారు అతడిని చేసుకునేందుకు అనుమతించలేదు. కష్టపడి తల్లిదండ్రులను ఒప్పించింది. చివరకు పెద్దల అంగీకారంతో ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వివాహం తర్వాత తన ప్రేమతో అతడిని మార్చుకోవచ్చని అనుకుంది. కానీ ఇదేమైనా సినిమానా.. కాదు కదా. పెళ్లైన కొన్నాళ్లకే ఆమెకు వాస్తవం తెలిసింది. అతడిని మార్చుకోవడం సంగతి పక్కకు పెడితే.. వేధింపులు భరించలేక సదరు సైకాలిజస్ట్ ఆత్మహత్య చేసుకుంది. ఈవిషాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మానసిక రోగి జీవితాన్ని బాగు చేసి.. తనను భద్రంగా చూసుకునే జీవిత భాగస్వామిగా మార్చుకోవాలని భావించి.. ప్రేమించి.. అతడిని పెళ్లి చేసుకున్న ఓ సైకాలజిస్ట్.. చివరకు అతడి వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సనత్‌నగర్ జెక్ కాలనీలో నివాసముండే ఎస్ఐ నర్సింహగౌడ్ కుమార్తె రజిత(33) సైకాలజీ చేసింది. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఆమెకు బంజారాహిల్స్‌లోని ఓ మానసిక ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న.. కేపీహెచ్‌బీ ప్రాంతానికి చెందిన ఆగు రోహిత్(33) అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈక్రమంలో రోహిత్ తనను తాను సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌నని రజితతో పరిచయం చేసుకున్నాడు. అది కాస్త స్నేహం.. ఆపై ప్రేమగా మారింది. ఈ క్రమంలో రోహిత్ ప్రవర్తన చూసిన రజిత..అతడు తనను నిజంగానే ప్రేమిస్తున్నాడని భ్రమ పడింది. ఆమె కూడా అతడిని ప్రేమించసాగింది. పైగా మానసిక పరిస్థితి సరిగా లేని రోహిత్‌ను తన ప్రేమతో మార్చుకోవాలని భావించింది. అతడిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న రజిత తన ప్రేమ గురించి తల్లిదండ్రులకు తెలిపిందిఅయితే రోహిత్ గురించి తెలుసుకున్న రజిత తల్లిదండ్రులు.. వారి పెళ్లికి అంగీకరించలేదు. కానీ రజిత పట్టుబట్టి తన తల్లిదండ్రులను ఒప్పించి.. రోహిత్‌ను వివాహం చేసుకుంది. ప్రేమించిన వాడినే భర్తగా పొందడంతో ఇక తన జీవితం సంతోషంగా సాగిపోతుందని రజిత కలలు కనసాగింది. కానీ ఆమె ఆశలు, కలలు అన్నీ చెదిరిపోయాయి. పెళ్లైన కొన్నాళ్లకే రోహిత్ తన అసలు రంగు బయటపెట్టాడు. ప్రారంభంలో తనను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పరిచయం చేసుకున్న రోహిత్.. వివాహం తర్వాత మాత్రం జల్సాలు చేస్తూ.. పని చేయకుండా గడిపేవాడు. తన ఖర్చుల కోసం రజిత జీతం డబ్బులు లాక్కునేవాడు. ఆమె నగరంలోని ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్లో చైల్డ్ సైకాలజిస్ట్‌గా పనిచేసేవారు. చెడు అలవాట్లు మానుకోవాల్సిందిగా రజిత అనేక సార్లు చెప్పినా.. రోహిత్‌లో మార్పు రాలేదు. దీనికి తోడు రోహిత్ తల్లిదండ్రులు, అతడి సోదరుడు కలిసి రజితను వేధించేవారు. డబ్బులు ఇవ్వకపోతే ఆమెని కొట్టేవారు. రోహిత్ వేధింపులు భరించలేక.. జులై 16న రజిత నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. కానీ అదృష్టవశాత్తు ఆమెని వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లడంతో ప్రమాదం తప్పింది. కానీ రజిత ఆలోచన మాత్రం మారలేదు. జులై నెలలోనే మరోసారి ఆత్మహత్యాయత్నం చేసింది. జులై 28న బాత్రూమ్ కిటికీ నుంచి కిందకు దూకింది. క్రమంలో రజిత తలకు తీవ్ర గాయాలు కావడంతో.. వెంటనే చికిత్స నిమిత్తం ఆమెని అమీర్‌పేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. రజితను పరీక్షించిన వైద్యులు.. ఆమెకు బ్రెయిన్ డెడ్ అయినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మానసిక రోగిని మార్చాలనుకుని ప్రేమ వివాహం చేసుకున్న రజిత.. చివరికు ప్రేమించిన వాడి వేధింపులు భరించలేక.. ఆత్మహత్య చేసుకోవడం ప్రతి ఒక్కరిని కన్నీరు పెట్టిస్తుంది

# 80 ఫేక్ సరోగసిలు.. నమ్రత కథ చాలా ఉంది



**హైదరాబాద్ :** సంతాన సాఫల్యం ముసుగులో అడ్డగోలు సంపాదనకు తెగించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కథ క్లయిమాక్స్‌కు చేరినట్టే ఉంది. గత వారంలో అరెస్టయిన డాక్టర్ నమ్రత కస్టడీ ముగియడంతో కోర్టులో ప్రవేశపెట్టారు పోలీసులు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉంటే? నాలుగురోజుల కస్టడీలో సృష్టి గ్యాంగ్‌నుంచి కీలక సమాచారాన్ని రాబట్టారు పోలీసులు..డాక్టర్ నమ్రత, విశాఖ సృష్టి కేంద్రం మేనేజర్ కళ్యాణి, ఏజెంట్‌గా వ్యవహరించిన మరో నిందితురాలు సంతోషి ముగ్గురినీ నార్త్‌జోన్ కార్యాలయంలో ఒకేచోట ఉంచి ప్రశ్నించారు. మొదట్లో అంత ఈజీగా నోరు మెదపలేదు. కీలక నిందితురాలు డాక్టర్ నమ్రతకు గతంలో జైలుకు వెళ్లి వచ్చిన అనుభవం ఉంది గనుక.. పోలీసుల దగ్గర తెలివితేటలు ప్రదర్శించినట్టు తెలుస్తోంది. కానీ.. పోలీసులు తాము సేకరించిన ఆధారాల్ని చూపించి, తమదైన స్టయిల్‌లో ఇంటరాగేట్ చేయడంతో చేసిందంతా కక్కేశారు నిందితులు.. దాదాపు 80 ఫేక్ సరోగసీ కేసులు చేసినట్టు.. ఒక్కొక్కరి దగ్గర 20 నుంచి 30 లక్షలు దండుకున్నట్టు ఒప్పుకున్నారు డాక్టర్ నమ్రత. ఈ దందాలో తమకు సహకరించిన అనస్థీషియా డాక్టర్ సదానందమ్‌కు భారీ నజరానా ఇచ్చినట్టు, సబ్ ఏజెంట్లకు కమిషన్ ఇచ్చినట్టు కూడా కస్టడీలో అంగీకరించారామె. అసోమ్, బీహార్, ముంబై, రాజస్థాన్ నుంచి పసికందుల్ని కొనుగోలు చేసి చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డారట. ఇంతా చేసి.. విశాఖలో నమోదైన కేసులో హైదరాబాద్‌లో ఏంటి హడావిడి అంటూ కొత్త వాదన తీసుకొచ్చారు డాక్టర్ నమ్రత. సంతానలేమితో బాధపడుతూ ఎంఈ కోసం వచ్చినవారిని మాయమాటలతో సరోగసీకి ఒప్పించి లక్షల్లో డబ్బు దండుకోవడం సృష్టి మేజిక్‌లో ఫస్ట్ స్టెప్. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి, ఏజెంట్ల సహకారంతో పేద మహిళల్ని ఉచ్చులోకి దింపడం సెకండ్ స్టెప్. విశాఖ, విజయవాడకు తరలించి వారికి పుట్టిన చిన్నారులను సరోగసీ పేరుతో వేరే దంపతులకు కట్టబెట్టడం.. ఇది మూడో స్టెప్. మీరిచ్చిన బిడ్డ తమ బిడ్డ కాదని ఎవరైనా ఎదురు తిరిగితే బెదిరించి భయపెట్టడం ఏజెంట్ కళ్యాణి డ్యూటీ అట. అటు.. సృష్టి మాయతో దగాపడ్డ మిగతా దంపతులు కూడా క్యూ కడుతున్నారు. ట్రీట్‌మెంట్ హిస్టరీ, రిపోర్టులు, నగదు బదిలీ వివరాలతో కంప్లయింట్స్ ఇస్తున్నారు. సాక్షుల సంఖ్య పెరగడంతో, కొత్తగా లభించిన ఆధారాల ద్వారా దర్యాప్తు మరింత లోతుగా జరిగి సృష్టి డొంక ఇంకా కదిలే అవకాశముంది. ఇప్పటిదాకా సృష్టి కేసుకు సంబంధించి 12 మంది అరెస్టయ్యారు. 6 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సూత్రధారి, ప్రధాన పాత్రధారి డా. నమ్రత చంచల్‌గూడ జైల్లో ఉన్నారు. కస్టడీలో ఉన్న మిగతా నిందితులు కళ్యాణి, ధనశ్రీ సంతోషి విచారణ ముగుస్తుంది. మొత్తానికి అమూల్యమైన మాతృత్వంతో చెలగాటం ఆడిన సృష్టికర్తలకు సినిమా కనిపిస్తోందిప్పుడు. –

# బ్రహ్మంగారి మాటలు నిజమవుతున్నాయా...



**ఖమ్మం :** బ్రహ్మంగారి కాలజ్ఞానం అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారుండరు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి.. ఎప్పుడు పుట్టారన్న దానికి స్పష్టమైన ఆధారాలు లేవు కానీ, 8 ఏళ్లు వచ్చేసరికి వీర బ్రహ్మేంద్రస్వామికి అపారమైన జ్ఞానం సంపాదించుకున్నారు. ఆధ్యాత్మికత చింతన కలిగిన ఆయన.. జ్ఞానసముపార్జన కోసం దేశ సంచారం చేశారు. ఇక ఆ తర్వాత భవిష్యత్‌లో ఏం జరగబోతుందో తాళపత్ర గ్రంథాల్లో రచించారు. ఆయన చెప్పిన వాటిల్లో చాలా వరకు నిజమవుతున్నాయి. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ వింత వెలుగులోకి వచ్చింది. ఇదో వింత.. స్థానికులు ఆశ్చర్యంగా చూస్తున్నారు.. దీంతో బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమవుతుందా..అనే చర్చ జరుగుతోంది. ప్రపంచ వినాశనం నిజమేనా.. కలిపురుషుడు జన్మించడం సాధ్యమా.. నాటినుండి ఒక్కొక్కటి నిజమవుతూ వస్తుంది. కొన్ని సంఘటనలు వింత గా, ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.. చింతమొక్క తనంతట తాను తిరుగుతూ సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది.. అసలు ఏమి జరుగుతుందా అని స్థానికులు చింత మొక్క వద్దకు వచ్చి వింతగా చూస్తున్నారు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ సీతారాంపురం రాఅ కాలనిలో జొన్నలగడ్డ వెంకటమ్మ అనే గృహిణి ఉదయం లేచి వాకిలి ఊడుస్తూ.. ఓ చింతమొక్క కదలడం గమనించింది. మొక్క ప్రక్కన ఏమైనా క్రిమి కీటకాలు విష సర్పాలు ఉన్నాయా అని భర్త మస్తాన్ ను పిలిచింది. భార్యాభర్తలు ఇరువురు ఆ చుట్టూ ప్రక్కల చూసి శుభ్రం చేసి చూశారు. చాలా సేపు ఏమి జరిగిందా అని గమనించారు.. కీటకాలు కనిపించకపోగా చింత మొక్క తనంతట తాను తిరుగుతూ.. విస్తుపోయే విధంగా కనిపించింది. ఈ విషయం ఈ నోటా.. ఆ నోటా ఊరంతా పాకింది. దీంతో గ్రామస్తులందరూ తిరుగుతున్న చింత మొక్కను చూడటానికి ఎగబడ్డారు. భారీగా తరలివచ్చిన ఇరుగుపొరుగు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఎలాంటి వింత అని.. బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమైందని స్థానికులు అంటున్నారు.

## నకాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు



ఈరోజు ధర్మవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) తో కలిసి హాజరైన ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా. సొసైటీ చైర్మన్ దాసం శేషారావు, డైరెక్టర్లు చీపితి అప్పలరాజు, పంపనబోయిన తాతాజీలకు అభినందనలు తెలియజేశారు. రైతులకు విరివిగా రుణాలు అందించి, సొసైటీ టర్నోవర్ పెంచాలని, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని, సొసైటీ అభివృద్ధికి పాలక మండలి కృషి చేయాలని కోరారు. రైతులకు జవాబుదారిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, రైతులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి రాఖీ కట్టిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు ...



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు.06 డోన్ మండలంలో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు అర్జున్ అమర్నాథ్ రెడ్డి రిసెప్షన్ వేడుకకు డోన్ పట్టణంలో హాజరైన మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ప్రత్యేకంగా కలిసిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు, రాఖీ పౌర్ణమిని పురస్కరించు కుని రాఖీ కట్టి సోదరునిగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగనన్న మాజీ ఎమ్మెల్యే గారికి మిఠాయిలు తినిపించారు. మాజీ ఎమ్మెల్యే గారితో పాటు వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారు కూడా వైస్ జగన్మోహన్ రెడ్డి గారిని కలిశారు..

## బీజేపీ సారథ్యం యాత్రకు బాపట్లలో ఘన స్వాగతం

**రైతుల సమస్యలపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్**



**బాపట్ల ఆగస్టు 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సారథ్యం బుధవారం బాపట్ల జిల్లాలో అంగరంగ వైభవంగా కొనసాగింది. పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి నిర్వహించిన శోభాయాత్ర బాపట్లలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఈ సందర్భంగా మాధవ్ బాపట్ల చేరాల రోడ్‌లోని రాష్ట్ర గిడ్డంగులలో నిల్వ ఉన్న పొగాకును పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడిన ఆయన, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం బీజేపీ యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత్ రెడ్డి బాపట్ల బిజెపి జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు ఆధ్వర్యంలో వైభవంగా యాత్ర కొనసాగింది

## అభాగ్యులను, మతిస్థిమితం లేని వారిని గుర్తించాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్:** కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఉండే అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేని వారిని, కుటుంబ సభ్యులకు దూరమైన వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వారిని హైదరాబాద్ లోని ఎన్జీవోలకు అప్పగించాలని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలాంటి వ్యక్తుల నుంచి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రాత్రిళ్ళు రోడ్లపై తిరగకుండా వారికి తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలన్నారు. వారి వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి అప్పగించాలన్నారు. అనాథలను వారికి అండగా నిలిచే ఎన్జీవోలకు అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు. సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, సీఐ రవీందర్, మెప్మా పీడీ వేణుమాధవ్ రెడ్డి, డీడబ్ల్యూఓ కార్యాలయ సిబ్బంది, వీబీ ఫౌండేషన్ నిర్వాహకులు వీరమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్ రెవిన్యూ, అశ్విని తానాజీ వాకాడే స్థానిక సంస్థలు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అనుష్క శెట్టి 'ఘాటి'.. ట్రైలర్ వచ్చేసింది!

అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాలో విక్రమ్ ప్రభు మరో కీలక పాత్రలో నటించారు. జాగర్లమూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన ఘాటి ట్రైలర్ చూస్తే గంజాయి నేపథ్యంలో ఈ కథను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. 'ఘాట్లలో గాటీలు ఉంటారు సార్' అనే డైలాగ్‌లో ట్రైలర్‌ను ప్రారంభించారు. ట్రైలర్ చూస్తే అనుష్క మరోసారి అరుంధతి తరహాలో రౌద్రంగా కనిపించింది. ట్రైలర్ చివర్లో 'సీతమ్మోరు లంక దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు గానీ' అనే డైలాగ్ ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది. కాగా.. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రటించారు. ఇప్పటికే పలుసార్లు వాయిదా పడిన ఈ సినిమా వచ్చేనెలలో థియేటర్లలో సందడి చేయనుంది. ఈ మూవీని తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమాకు నాగవెల్లి విద్యాసాగర్ సంగీతమందిస్తున్నారు.

# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నికితా దత్త



# నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే




బెట్టింగ్ యాప్ కేసు విచారణలో భాగంగా అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యలయం ముందుకు హాజరైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విచారణ ముగిసింది. బెట్టింగ్ యాప్స్‌పై ప్రచారం కేసులో దాదాపు నాలుగున్నర గంటలపాటు విచారణ జరుగగా.. ఈ యాప్స్‌లో ప్రమోషన్స్‌లో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఈడీ విజయ్‌ను విచారించినట్లు సమాచారం. అయితే ఈ విచారణ అనంతరం విజయ్ దేవరకొండ మీడియా ముందుకు వచ్చి మాట్లాడాడు. బెట్టింగ్ యాప్ కేసులో నా పేరు రావడంతో విచారణకు పిలిచారు. నేను ప్రమోట్ చేసింది గేమింగ్ యాప్స్ మాత్రమే. గేమింగ్ యాప్‌కి, బెట్టింగ్ యాప్‌కి అసలు సంబంధమే లేదు. రెండు వేరు వేరు. గేమింగ్స్ యాప్స్ అనేవి కంప్లీట్‌గా లీగల్. సుప్రీం కోర్టుచే గుర్తించబడినవి. ఇవి టాక్స్ కడతాయి. జీఎస్టీ ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఉంటాయి. నా బ్యాంకు లావాదేవీల వివరాలన్నీ ఈడీకి సమర్పించా. నేను ప్రమోట్ చేసిన %ూ%23 యాప్ తెలంగాణలో ఓపెన్ కాదు. నేను లీగల్ గేమింగ్ యాప్‌ను మాత్రమే ప్రమోట్ చేశా. దానికి సంబంధించిన ఒప్పందం వివరాలన్నీ ఈడీకి సమర్పించాను అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే ప్రకాష్ రాజ్‌ని ఈడీ విచారించగా, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మిలకు కూడా నోటీసులు జారీ చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).

# 'వార్2' నుంచి పార్టీ సాంగ్ అప్‌డేట్

బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'వార్ 2'. యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యచోప్రా ఈ సినిమాకు నిర్మిస్తుండగా.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి డ్యాన్స్ చేసిన సలామ్ అనాలి అనే పాట అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ పాటకు సంబంధించిన అప్‌డేట్‌ను రేపు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.





# నాని అభిమానులు బీ రెడీ.. సర్‌ప్రైజ్ వచ్చేస్తోంది..!

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం పీక్ స్టేజ్‌లో ఉన్నారు. వరుస విజయాలతో జోరుగా దూసుకెళ్తున్న నాని, క్రేజీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టుకుంటూ తన రేంజ్‌ను మరింత పెంచుకుంటున్నాడు. రీసెంట్‌గా హిట్-3 తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన నాని, ఇప్పటికే హ్యాట్రిక్ హిట్లను ఖాతాలో వేసుకున్నాడు. దసరా తో మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకున్న నాని, తర్వాత హాయ్ నాన్న తో ఫ్యామిలీ ఆడియన్స్‌ను మెప్పించాడు. ఆ వెంటనే వచ్చిన సరిపోదా శనివారం తో మరో సక్సెస్‌ను అందుకున్నాడు. ఇప్పుడు హిట్-3 తో వరుసగా నాలుగో విజయం సాధిస్తూ తన సత్తా చాటాడు. ప్రస్తుతం ప్యారడైజ్ అనే భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా, నాని కెరీర్‌లోనే హైయెస్ట్ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. 2026 మార్చి 26న విడుదలకు సిద్ధమవుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే లీక్ అయిన నాని లుక్‌కి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ సినిమాతో మరో హిట్ ఖాయమనే అంచనాలు నెలకొన్నాయి. టాలీవుడ్ టైర్-2 హీరోలలో నాని ఇప్పుడు ప్రత్యేకంగా నిలిచారు. బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధిస్తూ, వరుస హిట్స్‌తో తన మార్కెట్‌ను భారీగా పెంచుకున్నారు. ఓవర్సీస్ మార్కెట్‌లోనూ మిలియన్ డాలర్ క్లబ్‌ను పలుమార్లు తాకిన నాని, అక్కడ కూడా బలమైన ఫ్యాన్ బేస్‌ను ఏర్పాటు చేసుకున్నారు. నాని సినిమాలకు "మినిమమ్ గ్యారంటీ" అనే ట్యాగ్ ఏర్పడినట్టు అయ్యింది. ఈ స్థాయికి నాని చేరినదానికి ప్రధాన కారణం అతని స్క్రిప్ట్ సెలెక్షన్. భావోద్వేగాలకు పెద్దపీట వేసే కథలు, కంటెంట్‌తో పాటు కమర్షియల్ అంశాలను కూడా సమతుల్యం చేస్తూ సినిమాలను ఎంచుకుంటున్నాడు. శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న 'ది ప్యారడైజ్' పై అతిభారీ హైప్ క్రియేట్ అయింది. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆగస్టు 8న రిలీజ్ చేస్తున్నట్లో ఓ కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా మేకర్స్ తెలియజేశారు. తుపాకుల రాజ్యంలో నాని ఎలాంటి విస్ఫోటం సృష్టించి ఆ రాజ్యానికి మకుటం లేని మహారాజుగా ఎదుగుతాడా.. అనే విధంగా ఈ కాన్సెప్ట్ పోస్టర్‌ను మేకర్స్ తీర్చిదిద్దడం విశేషం.. ఈ చిత్రంలో రాఘవ్ జుయాల్, సోనాలీ కులకర్ణి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com